



Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | అన్నమయ్య జిల్లా | సంచిక : 268 | ఆదివారం 12 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# ఆ ఐదు అంశాలే కీలకం

- అమెరికా-ఇరాన్ చర్చల్లో ఇవే ప్రధానం
- పరిష్కారం కోసం తర్జన భర్జన
- శాంతి చర్చలపై సర్వత్రా ఉత్కంఠ

ఇస్లామాబాద్ – సూర్య వాస్తవం

పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్ కేంద్రంగా జరుగుతోన్న అమెరికా–ఇరాన్ మధ్య కీలక చర్చలకు ఐదు అంశాలు కీలకంగా మారాయి. ఇందులో లెబనాన్ పరిస్థితి, హార్ముజ్ జలసంధి, అణు కార్యక్రమం, ఇరాన్ ప్రాంతీయ మిత్రులు, ఆంక్షల సడలింపులు వంటివి ఉన్నాయి. ఇరు దేశాల మధ్య ఉన్న విభేదాలు ఇప్పటికే చర్చలకు పెద్ద అడ్డంకిగా మారాయి. ఎట్టకేలకు ఇరు దేశాల బృందాలు శాంతి చర్చలకు కోసం ఇస్లామాబాద్‌కు చేరుకున్నాయి. అయితే ఈ ఐదు సమస్యలకు పరిష్కారం లభించి, ఇరు దేశాల మధ్య యుద్ధం ముగింపునకు శాశ్వత పరిష్కారం లభిస్తుందా? అనే - మిగతా 2లో..





## ఘోర రోడ్డు ప్రమాదం.. 13 మంది మృతి

హైదరాబాద్ – సూర్య వాస్తవం

బిహార్‌లోని కటిహార్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కోధా బ్లాక్‌లో జాతీయ రహదారిపై బస్సు, ట్రక్కు, పికప్ వ్యాన్ ఒకదానికొకటి ఢీకొన్నాయి. వ్యాన్‌లోని 8 మంది అక్కడికక్కడే మృతి చెందగా.. ఆస్పత్రిలో ఐదుగురు మరణించారు. 30 మంది గాయపడ్డారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బస్సు డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్లే ప్రమాదం జరిగిందని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుల కుటుంబాలకు సీఎం నితీశ్ రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.

## ముంబైలో అగ్నిప్రమాదం..

- ఇద్దరు పిల్లలు, ఒక వ్యక్తి మృతి



ముంబై – సూర్య వాస్తవం

ముంబైలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. మీరా భయందర్ ప్రాంతంలోని మురికివాడల్లో శనివారం పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ఘటనలో - మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# మోడీ నోట మళ్లీ యుసీసీ మాట!

- అధికారంలోకి వస్తే బెంగాల్‌లో అమలు చేస్తాం
- ఎన్నికల సభలో ప్రకటన

జంగీపూర్ – సూర్య వాస్తవం

ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడి మరోసారి విద్వేష రాజకీయాలకు తెరతీశారు. ఎన్నికలలో లబ్ధి పొందడమే లక్ష్యంగా యూనిఫాం సివిల్‌కోడ్ (యుసిసిసి) అంశాన్ని ప్రస్తావించారు. ముర్షిదాబాద్ జిల్లాలోని జంగీపూర్‌లో శనివారం జరిగిన ర్యాలీలో మోడీ పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఆయన బెంగాల్‌లో బెంగాలీయులు మైనార్టీలుగా మారుతున్నారని చెప్పారు. దీనిని తాము ఎటువంటి పరిస్థితుల్లోనూ అనుమతించేది లేదని చెప్పారు. అందుకే యుసిసిని అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకునే బిజెపి మ్యానిఫెస్టోలోనూ ఈ అంశాన్ని పొందు పరిచినట్లు చెప్పారు. బెంగాల్‌లోని ప్రస్తుత టిఎంసి ప్రభుత్వం,. - మిగతా 2లో..



# కేరళంలో మళ్లీ ఎల్డీఎఫ్ సర్కార్

- ప్రకాశ్ కరత్ వెల్లడి
- కేరళ, అసోం, పుదుచ్చేరి ఎన్నికలు
- అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించాయన్న ఈసీ
- తమిళనాడు హోం కార్యదర్శి
- ధీరజ్ కుమార్‌నుపై బదిలీ వేటు



న్యూఢిల్లీ – సూర్య వాస్తవం

కేరళలో మరోసారి వామపక్ష ప్రజాతంత్ర సంఘటన (ఎల్డీఎఫ్) అధికారంలోకి వస్తుందని సీపీఐ(ఎం) సీనియర్ నేత ప్రకాశ్ కరత్ శనివారం విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రాథమిక నివేదికలు తమ కూటమికి సానుకూల ఫలితాలు సూచించాయని తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల గురించి ప్రశ్నించగా, ఆయన పై వ్యాఖ్యలు చేస్తూ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. " కేరళ పోలింగ్ ముగిసింది. ఎల్డీఎఫ్‌కు అంతా బాగానే వుందని వార్తలు అందుతున్నాయి. తిరిగి అధికారంలోకి వస్తామని మేం భావిస్తున్నాం." అని కరత్ మీడియాకు తెలిపారు.

**ముఖ్యమంత్రిపై ఇప్పటికి చర్చలేదు : కాంగ్రెస్**


కేరళ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడేందుకు ముందుగానే ముఖ్యమంత్రి పదవికి పరిశీలిస్తున్న అభ్యర్థుల పేర్లను వెల్లడించరాదని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు.

# ఇ3తో ఆర్థికంగా బలోపేతం చేస్తాం

- టీడీపీ కార్యకర్తలకు చంద్రబాబు భరోసా
- ప్రతి కులానికి రాజకీయ ప్రాతినిధ్యం

అమరావతి – సూర్య వాస్తవం

ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్ (ఇ3) విధానంతో టిడిపి కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేస్తామని తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. టిడిపి కార్యాలయంలో జరుగుతున్న ఆ పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్‌ల సమావేశంలో - మిగతా 2లో..






## సర్ ఎఫెక్ట్.. 12 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఆరు కోట్లకు పైగా తగ్గిన ఓటర్లు !

న్యూఢిల్లీ – సూర్య వాస్తవం

ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ శుక్రవారంతో పూర్తికావడంతో తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో కలిపి మొత్తంగా 6.08కోట్ల వరకు పేర్లు తొలగించబడ్డాయి. ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, తమిళ నాడు, రాజస్థాన్, - మిగతా 2లో..



## సింగర్ మంగ్లీపై కేసు నమోదు

- రూ.10కోట్లు మోసం చేసినట్టు అడ్వకేట్ ఫిర్యాదు

గండిపేట్ – సూర్య వాస్తవం

ప్రముఖ గాయని మంగ్లీపై హైదరాబాద్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. తన వద్ద నుంచి రూ.10 కోట్లు తీసుకుని మోసం చేయడంతోపాటు, డబ్బులు అడిగితే శవం కూడా దొరకకుండా చేస్తానని బెదిరించారని అడ్వకేట్ సుబ్బారావు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దాదాపు 150 మందిని ఇదే విధంగా ఆమె మోసం చేసినట్టు ఆరోపించారు. - మిగతా 2లో..

## సంపాదకీయం

# అన్ని రంగాలపై యుద్ధ ప్రభావం

పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు కేవలం భౌగోళిక రాజకీయాలకే పరిమితం కాలేదు.అవి గ్లోబల్ సప్లై చైన్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. యుద్ధం అనేది మానవ సమాజానికి అత్యంత ప్రమాదకరం. చరిత్రలో జరిగిన ప్రపంచ యుద్ధాలు అపార నష్టాన్ని మిగిల్చాయి. యుద్ధం వల్ల కేవలం రెండు దేశాలకే కాదు, మొత్తం ప్రపంచానికే కోలుకోలేని నష్టం జరిగి ఆర్థిక సంక్షోభంలోకి అనివార్యంగా నెట్టబడతాయి. యుద్ధం వల్ల జరిగే ప్రధాన నష్టం ప్రాణనష్టం. లక్షలాది మంది సైనికులు, సాధారణ ప్రజలు తమ ప్రాణాలను కోల్పోతారు. అనేక కుటుంబాలు తమ బంధువులను కోల్పోయి దుఃఖంలో మునిగిపోతాయి. రెండోది ఆర్థిక నష్టం. యుద్ధం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుంది. పరిశ్రమలు, వ్యవసాయం నిలిచిపోతాయి. ప్రభుత్వాలు రక్షణ ఖర్చుల కోసం భారీగా నిధులు ఖర్చు చేయాల్సి వస్తుంది.మూడవది మౌలిక సదుపాయాల నష్టం. యుద్ధ సమయంలో రహదారులు, వంతెనలు, భవనాలు ధ్వంసమవుతాయి. విద్యుత్, నీటి సరఫరా వంటి అవసరమైన సేవలు నిలిచిపోతాయి. నాలుగోది శరణార్థుల సమస్య. యుద్ధం కారణంగా ప్రజలు తమ ఇళ్లను వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఫలితంగా ఇరాన్?లో ఇప్పటికే ప్రజలు సంక్షోభంలో బతుకుతున్నారు.ప్రపంచ చమురు వాణిజ్యంలో 20 శాతం, భారతదేశ ముడి చమురు దిగుమతుల్లో 50 శాతం వాటా కలిగిన హోర్మూజ్ జలసంధి ప్రస్తుతం ఒ ప్రమాదకరమైన మలుపులో ఉంది. జల సంధి అధికారికంగా మూసివేయకపోయినా అక్కడ పెరిగిన ఇన్సూరెన్స్ రేట్లు, దాడులకు భయంతో షిప్పింగ్ కార్యాకలాపాలు స్తంభించిపోయాయి. దాదాపు 4500 భారతీయ ఎగుమతిదారులు, 1800 మంది దిగుమతిదారులు ఈ మార్గంపై ఆధారపడి ఉన్నారు. షిప్పింగ్ కంపెనీలు ఇప్పుడు వార్ రిస్క్ సర్ఛార్జ్, ఎమర్జెన్సీ ఫ్యూయల్ సర్ఛార్జ్ వంటి కొత్త పన్నులను విధిస్తున్నాయి. దీని వల్ల కంటైనర్ రవాణా ఖర్చు ఏకంగా రెండు వేల నుంచి మూడు వేల డాలర్ల వరకు పెరిగింది షిప్పింగ్ ఆలస్యం వల్ల వస్తువులు చేరడానికి పట్టే సమయంలో మరో పది నుంచి ఇరవై రోజులు పెరుగుతోంది. ఆసియాలోనే అతి పెద్ద ఆటోమొబైల్ విడిభాగాల మార్కెట్ అయిన ఢిల్లీలోని కశ్మీర్ గేట్‌లోని పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ముడి చమురు ధరలు పెరగడం వల్ల ప్లాస్టిక్, రబ్బర్, ప్యాకేజింగ్ మెటీరియల్స్ ధరలు పెరిగాయి. మార్కెట్ నిపుణుల ప్రకారం విడిభాగాల తయారీ ఖర్చు 25 శాతం నుంచి 50 శాతం వరకు పెరిగింది. మరోవైపు ఇంధన ధరల పెరుగుదల వల్ల ఫ్యాక్టరీల్లో కార్మికులు స్వగ్రామాలకు తరలిపోతుండటంతో ఉత్పత్తి కుంటుపడింది. రబ్బర్ విడిభాగాల తయారీ ఖర్చు పది నుంచి 16 రూపాయలకి పెరగగా, ముడి చమురు ధరల పెరుగుదల వల్ల ప్లాస్టిక్ వస్తువుల ధరలు రెట్టింపు అవుతున్నాయి. దీనికి తోడు హుర్మూజ్ జలసంధి వద్ద సుమారు 2,300 పెట్రోలియం కంటైనర్లు నిలిచిపోవడం వల్ల సప్లై పూర్తిగా దెబ్బతింది. కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి తయారీదారులు ధరలను పెంచడం అనివార్యమని ప్రకటించారు. ముడిసరుకుల ధరలు పెరగడం వల్ల కార్లు, టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్ల ధరలు ఐదు శాతం నుంచి ఆరు శాతం వరకు పెరగనున్నాయి. మెర్సిడెస్ బెంజ్, ఆడి వంటి సంస్థలు ఇప్పటికే రెండు శాతం ధరల పెంపును ప్రకటించాయి. షూస్, ప్లాస్టిక్ ఆధారిత దుస్తుల ధరల 8 శాతం నుంచి 12 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది.వాహన తయారీ సంస్థలు పాండమిక్ సమయంలో చేసినట్టుగానే క్రైసిస్ మేనేజ్‌మెంట్ టీమ్‌లను ఏర్పాటు చేస్తున్నాయి. అల్యూమినియం, కాపర్, ఎలక్ట్రానిక్ విడిభాగాల కోసం ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే మార్గాలను అన్వేషిస్తున్నాయి. అయినప్పటికీ భారత్ విడిభాగాలు దిగుమతుల్లో చైనా వాటా 30 శాతంగా ఉంది. జర్మనీ, దక్షిణ కొరియా నుంచి కూడా దిగుమతులు పెరుగుతున్నప్పటికీ, ప్రస్తుతం పరిస్థితుల్లో ధరల నియంత్రణ అనేది తయారీదార్లకు ఒక సవాల్‌గా మారింది. నేటి పరిస్థితులు చూస్తుంటే 1970 నాటి అంతర్జాతీయ సంక్షోభాన్ని గుర్తు తెస్తుందని నిపుణులు చెబుతున్నారు. కేవలం చమురు మాత్రమే కాదు, టైల్స్, పేపర్, పెట్రోకెమికల్ ఉత్పత్తులపై ఆధారపడిన పరిశ్రమలు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి.పశ్చిమాసియాలో జరుగుతున్న ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం గత నెల రోజులుగా తీవ్రస్థాయిలో కొనసాగుతూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. యుద్ధంపై అమెరికా ఇప్పటికే 27 బిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. యుద్ధానికి ప్రతి సెకనుకు 10,300 వేల డాలర్స్ ఖర్చు అవుతున్నాయి, ఆయుధాలకు, 320మిలియన్, విమానాలకు 245 మిలియన్, నేవీకి 155 మిలియన్, రక్షణ వ్యవస్థకు 95 మిలియన్ డాలర్లు, దీనివలన భవిష్యత్ లో అమెరికా ఎదుర్కొనే సంక్షోభం గ్రహించి అమెరికా చరిత్రలో తొలిసారి 50 రాష్ట్రాలలో 'నో కింగ్ నో వార్' నినాదంతో లక్షలాది ప్రజలు నిరసన వ్యక్తం చేశారు, ఇరాన్, ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలు యుద్ధం ముగియాలని కోరుకుంటున్నాయి. కానీ అమెరికా అవలంబిస్తున్న విధానాల వలన యుద్ధం ఇప్పట్లో ముగిసే అవకాశాలు కనిపించడం లేదు.హార్మూజ్? జలసంధి తెరిచేందుకు ప్రయత్నిస్తే ఉద్రిక్తతలు మరింత పెరుగుతాయి. నాటో కూటమిని ట్రంప్ మద్దతు కోరినా సానుకూల స్పందన లేదు. దీనితో అమెరికా దిక్కు తోచని పరిస్థితుల్లో కూరుకుపోయిందని అర్థమవుతోంది. ఇరాన్, ఇజ్రాయెల్ ఇతర గల్ఫ్ దేశాలు అనేక రకాల నష్టాలు ఎదుర్కొంటున్నాయి. తిరిగి కోలుకోవడానికి ఎన్ని ఏండ్లు పడుతుందో చెప్పలేం. అమెరికా సైనిక స్థావరాల మీద ఇరాన్ దాడులు చేయడం కొనగిస్తూనే వుంది. పైగా అమెరికాకు చెందిన 18 కంపెనీలపై దాడులు చేస్తామని హెచ్చరించడంతో లక్షలాది ఉద్యోగులు తమ ప్రాణాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. అమెరికా మద్దతుతో ఇజ్రాయెల్ ఇరాన్ పై నిరంతర దాడులు చేస్తోంది, అయితే యుద్ధంతో ఎలాంటి సంబంధం లేని భారతదేశం తీవ్ర ఇబ్బందులు పడుతోంది. అన్ని రంగాలలో సంక్షోభం నెలకొంది. యుద్ధ ప్రభావంతో తగ్గిన నౌకల రవాణా వల్ల ముడి సరుకు దిగుమతి తగ్గి రెట్టింపు స్థాయిలో ధరలు పెరిగాయి. ఒక్క ఫార్మా రంగంలోనే మార్చినెలలో రూ. 5000 కోట్లు నష్టం జరిగింది అని అంచనా వేస్తు న్నారు. చమురు, గ్యాస్ ధరల పెరుగుదల, ఆహార పదార్థాల కొరత, వలన సామాన్య ప్రజలకు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు తప్పని పరిస్థితి. వ్యవసాయ రంగంలో కూడా తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది,

# ఇ3తో ఆర్థికంగాబలోపేతం చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

ఆయన శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'కాఫీ కబుర్లు' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇ3 వ్యవస్థను త్వరలోనే అమలులోకి తీసుకువస్తామని చెప్పారు. క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ అడ్రస్సుగా టిడిపిని నిలిపేలా కార్యకర్తలు పనిచేయాలని చంద్రబాబు అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం-అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని కూడా అర్థమయ్యేలా ప్రజలకు చెప్పాలని కార్యకర్తలకు సూచించారు. సమగ్రనీటి నిర్వహణతో భూగర్భ జలాలు పెంచడంతో పాటు ప్రాజెక్టుల్లో నీటిని నింపామని, మే 15వ తేదినే పంటలకు నీళ్లు ఇస్తామని తెలిపారు. ప్రతీ కులానికి రాజకీయంగా ప్రాతినిధ్యం కల్పిస్తామన్నారు. నీతి నిజాయితీగా ఉంటేనే విలువగల రాజకీయాలు చేయగలుగుతామని అన్నారు. ప్రజలకు సేవ చేయడం కోసం రాజకీయాలు చేయాలని, కానీ జీవనోపాధిగా రాజకీయాలను ఎంచుకోకూడదన్నారు. జరుగుతున్న పరిణామాలను, ప్రత్యర్థి పార్టీ దుర్మార్గాలను సామాన్య కార్యకర్తలైనా మెరుగ్గా విశ్లేషించేలా అవగాహన పెంచుకోవాలని దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వం విద్యుత్ చార్జీలను 9 సార్లు పెంచి ప్రజలపై భారం వేసిందన్నారు. కానీ కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను తగ్గిస్తోందని, ఇంకా తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎస్సి,ఎస్టిలకు ఉచితంగా సోలార్ ఏర్పాటు చేస్తున్నామని, బిసిలకు రూ.20వేలు ప్రభుత్వం తరపున ఇస్తున్నామని వెల్లడించారు. పిఎం కుసుమ్ కింద 2కిలో వాట్ల వరకూ సబ్సిడీ వర్తిస్తుందన్నారు. నాడు ఐటీతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేసినట్టే, నేడు క్వాంటంతో రాష్ట్రాన్ని, అమరావతిని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. క్వాంటం కంప్యూటర్ పెట్టాలని మనం అనుకుంటే ఆ కంప్యూటర్లు తయారు చేసేందుకు సంస్థలు ముందుకొచ్చాయని అన్నారు.

# ఆ ఐదు అంశాలే కీలకం

(మొదటిపేజీ తరువాయి)

ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.

**లెబనాన్ అంశం**

తన మిత్ర దేశం లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడులను ఇరాన్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కాల్పుల విరమణ వేళ ఇజ్రాయిల్ దాడులపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. దీంతో లెబనాన్‌లోని సాయుధ గ్రూపు హిజ్బుల్లా లక్ష్యంగా ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న దాడులు చర్చలను ప్రభావితం చేసే ప్రమాదం ఉందని విశ్లేషకులు చెప్తున్నారు. ఈ విషయంలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఇప్పటికే గట్టి హెచ్చరికలు పంపారు. లెబనాన్‌పై ఈ దాడులు కొనసాగితే చర్చలు అర్థహీనమవుతాయని చెప్పారు. అయితే ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మాత్రం హిజ్బుల్లాపై చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

**హోర్ముజ్ జలసంధి**

హోర్ముజ్ జలసంధి ప్రపంచంలో అత్యంత కీలకమైన చమురు మార్గం. అమెరికా, ఇరాన్ మధ్య రెండు వారాల యుద్ధ విరమణ తర్వాత కూడా చాలా తక్కువ నౌకలు మాత్రమే ఈ మార్గం గుండా వెళ్తున్నాయి. వందల నౌకలు, వేల సిబ్బంది గల్ఫ్‌లో చిక్కుకున్నాయి. దీంతో ఇది ప్రపంచ ఇంధన కొరతకు దారి తీసింది. ఇరాన్ ఈ జలసంధిని తమ సార్వభౌమ ప్రాంతంగా ప్రకటిస్తూ కొత్త నియమాలు తీసుకురావాలని చూస్తోంది. కొన్ని నౌకల నుంచి రెండు మిలియన్ డాలర్ల వరకు ఫీజులు వసూలు చేస్తున్నట్టు సమాచారం. ఈ విషయంలో ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీవ్రంగా హెచ్చరించారు.

**అణు కార్యక్రమం**

ఇది అత్యంత ప్రధాన వివాదాస్పద అంశం. ఇరాన్ అణ్వాయుధాలు తయారు చేయకూడదన్నది అమెరికా డిమాండ్. తమకు శాంతియుత ప్రయోజనాల కోసం యురేనియం శుద్ధి హక్కు ఉందన్నది ఇరాన్ వాదన. ఇరాన్ ప్రతిపాదనలో ఈ హక్కుకు అంతర్జాతీయ గుర్తింపు కోరింది. అమెరికా మాత్రం యురేనియం శుద్ధిని పూర్తిగా నిలిపివేయాలని కోరుతోంది.

**ఇరాన్ ప్రాంతీయ మిత్రులు**

ఇరాన్‌కు ప్రాంతీయంగా ఉన్న మిత్రబలగాలు ఎంతో కీలకమైనవి. ఇందులో లెబనాన్‌లో హిజ్బుల్లా, యెమెన్‌లో హౌతీలు, గాజాలో హమాస్, ఇరాక్‌లో మిలీషియా గ్రూపులు ఉన్నాయి. అయితే ఇజ్రాయిల్ మాత్రం వీటిని భారీ ముప్పుగా చూస్తోంది. వాటిపై చర్యలకు దిగుతోంది. దీంతో ఈ అంశం కూడా చర్చల్లో కీలకంగా మారింది.

**ఆంక్షల సడలింపు**

ఇరాన్‌పై దశాబ్దాలుగా కఠిన ఆంక్షలు ఉన్నాయి. అన్ని అమెరికా, అంతర్జాతీయ ఆంక్షలను తొలగించాలని ఇరాన్ డిమాండ్ చేస్తోంది.

సుమారు 120 బిలియన్ డాలర్ల ఫ్రీజ్ చేసిన తమ ఆస్తులను విడుదల చేయాలని అంటోంది. ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాఘెర్ ఖలీబాఫ్ ఈ డిమాండ్‌ను పునరుద్ఘాటించారు. అయితే అమెరికా మాత్రం ఈ విషయంలో సానుకూలంగా లేదని సమాచారం.

# కేరళంలో మళ్లీ ఎల్డీఎఫ్ సర్కార్

(మొదటిపేజీ తరువాయి)

తొలుత రమేశ్ చెన్నితాలకు కాంగ్రెస్ ఎంపీ సుధాకరన్ మద్దతునివ్వగా, వి.డి.సతీశన్‌కే తన మద్దతు వుంటుందన్నట్లు ఎర్నాకుళం డీసీసీ అధ్యక్షుడు మహ్మద్ షియాస్ పేర్కొన్నారు. ఈ దశలో ఇలాంటి అభిప్రాయాలు వ్యక్తం చేయడం సరికాదని కాంగ్రెస్ నేత మురళీధరన్ పేర్కొన్నారు. పార్టీలో గల విభేదాలు బయటకు పొక్కడం మంచిది కాదన్నారు. ఎవరూ కూడా అటువంటి పరిస్థితులు సృష్టించరాదన్నారు. అయినా ముఖ్యమంత్రి ఎంపికకు పార్టీ ఒక పద్ధతిని నిర్ణయించిందని, దాని ప్రకారమే కేరళలో కొనసాగుతుందని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ పేర్కొన్నారు.

**నా అభ్యర్థిత్వాన్ని రద్దు చేయడానికి ప్రయత్నాలు : మమత**

ఎన్నికల్లో ప్రజాస్వామ్యబద్ధంగా పోటీచేసి గెలుపొందే దమ్ము బీజేపీకి లేదని, అందుకే అక్రమ మార్గాల్లో ఓట్లను బలవంతంగా హస్తగతం చేసుకునేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందని బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ విమర్శించారు. తనపై రెండు తప్పుడు కేసులు పెట్టడం ద్వారా దక్షిణ కోల్‌కతాలోని బాబనిపూర్ లో తన అభ్యర్థిత్వాన్ని రద్దు చేయడానికి బీజేపీ ప్రయత్నించిందని విమర్శించారు. కానీ తమ పార్టీ కార్యకర్తలు, ప్రజల కారణంగా ఆ ప్రయత్నం వమ్ము అయిందని అన్నారు.

**అంతర్జాతీయ దృష్టినాకర్షించిన అసెంబ్లీ ఎన్నికలు : ఈసీ**

ఇటీవల జరిగిన కేరళ, అసోం, పుదుచ్చేరి ఎన్నికలు అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించాయన్నారు. 22 దేశాలకు చెందిన 38 మంది ప్రతినిధులు భారతదేశంలో జరిగిన ఎన్నికల ప్రక్రియను వీక్షించారని ఎన్నికల కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది. ఎన్నికల కమిషన్ అంతర్జాతీయ ఎన్నికల సందర్శకుల కార్యక్రమం (ఐఈవీపీ) 2026లో భాగంగా భారతదేశ ఎన్నికల ప్రక్రియ స్థాయి, కచ్చితత్వం, క్రియాశీలతను ప్రతినిధులు పరిశీలించారని ఇసి ప్రకటన తెలిపింది. ఇది 'యావత్ ప్రపంచానికి సంబంధించి ప్రజాస్వామ్యానికి నిజమైన పండుగ' అని వారు అభివర్ణించారని పేర్కొంది. రికార్డు స్థాయిలో ఓటర్లు పాల్గొనడాన్ని వారు అభినందించారని తెలిపింది. ప్రతి ఒక్కరిలో ఓటు వేయాలనే ఆత్రుత, ఉత్సాహాన్ని చూశామని ఆ ప్రకటన పేర్కొంది. విస్తారమైన ఈ ప్రక్రియను ఇంత కచ్చితంగా,చక్కగాచేసిన ఈ కార్యక్రమం నుండి తాము నేర్చుకోవాల్సింది చాలా వుందని క్రొయేషియాకు చెందిన బ్రమినిరన్ ఫర్కాస్ వ్యాఖ్యానించారు.

**తమిళనాడు హోం, చీఫ్ సెక్రెటరీలు బదిలీ**

తమిళనాడు హోం కార్యదర్శి ధీరజ్ కుమార్‌ను బదిలీ చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది.వాయన స్థానంలో కె.మణివాసన్‌ను నియమించింది. తక్షణమే బాధ్యతలు చేపట్టాల్సిందిగా 1993 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన వాసన్‌ను ఆదేశించింది. ఎన్నికలు పూర్తయ్యేవరకు కుమార్‌ను ఎక్కడా పోస్టింగ్‌లో నియమించవద్దని పేర్కొంది. అంతకుముందు తమిళనాడు చీఫ్ సెక్రటరీ మురుగానందం ను కూడా బదిలీచేయాలని ఆదేశాలు జారీ చేసింది.

**మహిళా సాధికారత, బాలల బ్రేక్‌ఫాస్ట్ పథకాలు**

మహిళా సాధికారతా పథకం, ముఖ్యమంత్రి బ్రేక్‌ఫాస్ట్ పథకం తన మనస్సుకు దగ్గరైన పథకాలని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. దేశంలోని ఇతర రాష్ట్రాల మాదిరిగానే ఇక్కడా అమలు చేస్తున్న మహిళా సాధికారతా కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

అలాగే బాలల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సంబంధించి తీసుకువచ్చిన బ్రేక్‌ఫాస్ట్ పథకం వల్ల కూడా అనేక ప్రయోజనాలు అందుతున్నాయన్నారు. ఒక ఇంటర్వ్యూలో ముఖ్యమంత్రి ఈ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

**అసోంలో ఒక బూత్‌లో రీ పోలింగ్**

అసోంలోని శ్రీభూమి జిల్లాలో కరీంగంజ్ (నార్త్) నియోజకవర్గంలో ఒక బూత్‌లో రీ పోల్‌కు ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఆమేరకు బూత్ నెంబర్ 239లో శనివారం పోలింగ్ ప్రశాంతంగా సాగింది. బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ నేపథ్యంలో రీపోలింగ్‌కు ఆదేశాలు జారీ చేశారు.

# మోడీ నోట మళ్లీ యుసీసీ మాట!

(మొదటిపేజీ తరువాయి)

దాని అధినేత మమతా బెనర్జీ చొరబాటు దారుల మద్దతుపై ఆధారపడుతున్నారని ఆయన అన్నారు. అటువంటి వారందరిని గుర్తించి వెనక్కి పంపివేస్తామని అన్నారు. 'మహా జంగిల్ రాజ్' పాలనకు ముగింపు పలకడానికే యుసిసి అంశాన్ని మ్యానిఫెస్టోలో కూడా చేర్చామని, తృణమూల పాలన అంతానికి అది ఒక రోడ్‌మ్యాప్ అని చెప్పారు. మమత బెనర్జీ తన పాత నినాదం 'మా-మాటి-మానుష్'ను విడిచిపెట్టేశారని, చొరబాటు దారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో వేగంగా జనాభా పెరుగడమే దీనికి నిదర్శనమని చెప్పారను.

# ముంబైలో అగ్నిప్రమాదం..

(మొదటిపేజీ తరువాయి)

ముగ్గురు మృతి చెందారు. మీరా భయందర్‌లోని ఇంద్రలోక్ ఫేజ్ 4లో ఈ అగ్నిప్రమాదం జరిగింది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ దుర్ఘటన జరిగిందని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనలో ఇద్దరు పిల్లలు, 40 ఏళ్ల వ్యక్తి మరణించారు. అయితే మంటలు భారీ ఎత్తున ఎగిసిపడ్డాయి. గ్యాస్ సిలిండర్లు పేలిపోవడంతోనే ఈ మంటలు ఎగిసిపడినట్లుగా తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సర్ ఎఫెక్ట్..

(మొదటిపేజీ తరువాయి)

ఛత్తీస్‌గడ్, కేరళ, పుదుచ్చేరి, అండమాన్ నికొబార్ దీవులు, లక్షద్వీప్, గుజరాత్, మధ్యప్రదేశ్, గోవాల్లో తుది ఓటర్ల జాబితాలను ప్రచురించారు. గత కొద్ది నెలలుగా ఈ రాష్ట్రాల చీఫ్ ఎన్నికల అధికారులు, ఎన్నికల కమిషన్ పంచుకున్న డేటా ప్రకారం, గతేడాది అక్టోబరు 27న సర్ ప్రక్రియను ప్రారంభించినపుడు ఈ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మొత్తంగా ఓటర్లు 51 కోట్ల మంది ఓటర్లు వున్నారు. సర్ ముగిసిన తర్వాత, మొత్తంగా ఓటర్ల జాబితా దాదాపుగా 44.92కోట్లుగా వుంది. అంటే దాదాపుగా 6.08 కోట్ల మంది తగ్గారు. ఈ నెల్లో మిగిలిన రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు కూడా ముగిసిన తర్వాత ఇక మిగిలిన 17 రాష్ట్రాలు, ఐదు కేంద్రపాలిత ప్రాంతాల్లో సర్ ప్రారంభం కానుంది. అక్కడ దాదాపుగా 40 కోట్ల మంది ఓటర్లు వుండనున్నారు.

# సింగర్ మంగ్లీపై కేసు నమోదు

(మొదటిపేజీ తరువాయి)

ఈ వ్యవహారంలో దర్శకుడు వేణు ఉడుగుల, మంగ్లీ సోదరుడు కూడా భాగస్వాములని చెప్పారు. తనకు ప్రాణహాని ఉందని ఫిర్యాదులో పేర్కొనడంతో పోలీసులు బీఎన్ఎస్ 351(2), 352 సెక్షన్ల కింద మంగ్లీ, వేణు ఉడుగుల, మంగ్లీ సోదరుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

**తప్పుడు ఆరోపణలు : నార్సింగి పీఎస్‌లో మంగ్లీ ఫిర్యాదు**

తమపై తప్పుడు ఆరోపణలు చేశారని న్యాయవాది శుభాసింగ బోస్‌పై ప్రముఖ సింగర్ మంగ్లీ శనివారం రంగారెడ్డి జిల్లా నార్సింగి పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. తాను ఇతరుల నుంచి రూ.150 కోట్లు వసూలు చేసి మోసం చేశానని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మార్చి 21న శుభాసింగబోస్ పేరుతో తనను పరిచయం చేసుకున్న ఓ వ్యక్తి, ఆ తరువాత బెదిరించడంతోపాటు అమర్యాదగా మాట్లాడారని తెలిపారు. దాంతో అతన్ని మందలిస్తే.. తనను అప్రతిష్ట పాలుచేస్తానని బెదిరించినట్టు మంగ్లీ ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే, మరో వ్యక్తితో కలిసి అవమానకర వ్యాఖ్యలు చేశారన్నారు. ఎలాంటి సంబంధమూ లేని కరెన్సీ నోట్లు ఉన్న వీడియో చూపించి తనను ఇబ్బందులకు గురిచేస్తున్నట్టు తెలిపారు. ఈ క్రమంలోనే తనపై పంజాగుట్ట పీఎస్‌లో ఫిర్యాదు చేశారని ఆరోపించారు. మంగ్లీ ఫిర్యాదు మేరకు శుభాసింగ బోస్‌పై 79, 351 (3) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

### వైభవంగా శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామికి
# పంచమృతాభిషేకం



**ఉరవకొండ - సూర్య వాస్తవం:** ఉరవకొండ పట్టణంలోని కనేకల్ క్రాస్ వద్ద వెలసిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం శనివారం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. పంచామృత అభిషేకాలు శనివారం తెల్లవారుజామున స్వామివారికి శాస్త్రోక్తంగా నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామివారికి విశేష అలంకరణ చేసి, నిత్య పూజా కార్యక్రమాలను ఘనంగా గావించారు. పూజా కార్యక్రమాలు ముగిసిన తర్వాత భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. కోరిన కోర్కెలు తీర్చే కలియుగ దైవంగా ప్రసిద్ధి చెందిన ఈ స్వామివారిని దర్శించుకోవడానికి ఉరవకొండ పరిసర ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం అంతా గోవింద నామస్మరణతో మారుమోగింది.



## సీఐ మహానంది ఆధ్వర్యంలో ఆపరేషన్ " వజ్రప్రహార్ "

**ఉరవకొండ - సూర్య వాస్తవం:** ఉరవకొండలోని కొలిమి లేఅవుట్ స్థానిక పరిసర ప్రాంతాలలో పోలీసులు 'ఆపరేషన్ వజ్రప్రహార్ నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఉరవకొండ మరియు వజ్రకరూరు పోలీస్ సిబ్బందితో కలిసి ఇళ్లు, అనుమానాస్పద ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. కేవలం తనిఖీలే కాకుండా, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై కాలనీవాసులకు యువతకు అవగాహన కల్పించారు. నేరాల నియంత్రణలో కేవలం పోలీసులు మాత్రమే కాకుండా, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని అలాగే నేరాలు నియంత్రణలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని, అన్నారు. అనుమానితుల సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఉరవకొండ సీఐ మహానంది ఆధ్వర్యంలో స్థానిక సిబ్బందితో పాటు వజ్రకరూర్ ఎస్ఐ సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవి ఉష్ణోగ్రత పెరగనుంది- జర జాగ్రత్త

### మండల వ్యవసాయ అధికారి
### జిపి ఓబులేసు



**వేముల - సూర్య వాస్తవం:** పెరుగుతున్న ఉష్ణోగ్రతలు వడదెబ్బకు దారితీసే అవకాశం ఉన్నందున, ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు గరిష్ట జాగ్రత్తలు తీసుకోవాలని ఏప్రిల్ 19 నుండి మే 31 వరకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎవరూ బయటకు రావద్దని, ప్రత్యేకంగా బహిరంగ ప్రదేశాలకు వెళ్లకూడదు అని మండల వ్యవసాయ అధికారి ఓబులేసు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన పత్రిక ముఖంగా తెలియజేస్తూ ఉష్ణోగ్రత 45లీజ నుండి 55లీజ వరకు పెరగవచ్చని వాతావరణ శాఖ తెలిపింది. ఈ సమయంలో భూమి మీద నేరుగా 70% అతినీలలోహిత సూర్య కిరణాలు ప్రసరిస్తాయి. ఎవరికైనా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా అకస్మాత్తుగా అస్వస్థత కలిగితే వెంటనే డాక్టర్‌ను సంప్రదించండి. గాలి సరిగా వచ్చేలా గదుల తలుపులు తెరిచి ఉంచండి. మొబైల్ వినియోగాన్ని తగ్గించండి, అధిక వేడి కారణంగా మొబైల్ పేలే ప్రమాదం ఉంది. జాగ్రత్తగా ఉండాలని మరియు ఈ సమాచారాన్ని ఇతరులకు కూడా తెలియజేయండి అని ముందస్తు హెచ్చరికగా తెలియజేస్తూ, ప్రజలు పెరుగు, మజ్జిగ, నిమ్మ పండు రసం వంటి చల్లని పానీయాలను ఎక్కువగా తీసుకోవడం వలన ఆరోగ్యానికి చల్లదనం ఏర్పడుతుందని పలు సూచనలు సలహాలు అందించారు.

### హత్యాయత్నం కేసు
# సీన్ రీ-కన్‌స్ట్రక్షన్

**- చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు**
**- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు**

**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణంలో సంచలనం సృష్టించిన ఇత్తల జగదీష్ హత్యాయత్నం కేసులో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. శనివారం పులివెందుల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద అర్బన్ సీఐ శ్రీరామ్ ఆధ్వర్యంలో నిందితులతో 'సీన్ రీ-కన్‌స్ట్రక్షన్' నిర్వహించారు.?ఈ నెల 8వ తేదీన ఇస్లాం పురానికి చెందిన జగదీష్‌పై పాత బస్టాండ్ సమీపంలో హత్యాయత్నం జరిగిన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితులుగా ఉన్న ఆలపాటి తిరుపాలు, అరిగెల విక్రమ్, కటిక శ్రీనివాసులును నేడు పోలీసులు ఘటన స్థలానికి తీసుకెళ్లారు. దర్యాప్తులో భాగంగా దాడి ఎలా జరిగింది? ఎవరెవరు ఏ పాత్ర పోషించారు? అనే అంశాలను నిందితులు పోలీసులకు వివరించారు. నిందితులు చెప్పిన వివరాలను దాడి జరిగిన తీరును పోలీసులు క్షుణ్ణంగా రికార్డు చేశారు. నిందితులను పోలీసులు తీసుకురావడంతో స్థానికులు పెద్ద సంఖ్యలో గుమిగూడి ఆసక్తిగా గమనించారు.?ఈ సందర్భంగా సీఐ శ్రీరామ్ మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సీమ ద్రోహి చంద్రబాబే

### జగన్ గురించి మాట్లాడే స్థాయి ఎమ్మెల్సీకి లేదు
## వైఎస్సార్‌సీపీ నేతల మండిపాటు




**పులివెందుల - సూర్య వాస్తవం:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వైసిపి శ్రేణులు అంబకపల్లి నారాయణస్వామి ఓ తూరు రసూల్, పులివెందుల పట్టణ వైసిపి అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్లపల్లి కిషోర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, చంద్రమౌళి వైసిపి నాయకులు మాట్లాడుతూ రామగోపాల్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని, జగన్‌ను విమర్శించే స్థాయి ఎమ్మెల్సీకి లేదని లేదని ధ్వజమెత్తారు. 1978 నుండి రాయలసీమ ప్రయోజనాల కోసం, సాగునీటి కోసం పోరాడిన ఏకైక కుటుంబం వైఎస్ కుటుంబమని నేతలు గుర్తు చేశారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ వివేకానంద రెడ్డి, ప్రస్తుత ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఈ ప్రాంతం కోసం పాదయాత్రలు చేసి ఇక్కడి కష్టాలను ప్రత్యక్షంగా చూశారని తెలిపారు. రాయలసీమను సస్యశ్యామలం చేసే హెచ్ఎన్ఎస్ఎస్, జిఎన్ఎస్ఎస్ ,ఎస్ఆర్బిసి, వెలిగొండ వంటి కీలక ప్రాజెక్టులన్నీ వైఎస్సార్ పాలనలోనే పురుడు పోసుకున్నాయని వారు స్పష్టం చేశారు. పోతిరెడ్డి పాడు సామర్థ్యాన్ని పెంచి సీమకు నీరు తెచ్చిన ఘనత రాజశేఖర్ రెడ్డిదేనని గుర్తు చేశారు. రాయలసీమను రతనాల సీమగా మార్చే భగీరథ ప్రయత్నం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును త్రుంగలో తొక్కి చంద్రబాబు నాయుడు సీమ ద్రోహిగా చరిత్రలో నిలిచిపోయారని నేతలు విమర్శించారు. చంద్రబాబు సొంత నియోజకవర్గమైన కుప్పానికి కూడా నీరు అందించిన ఘనత వైఎస్సార్ కుటుంబానిదేనని వారు ఎద్దేవా చేశారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన సిబిఆర్ రిజర్వాయర్ విషయంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని నేతలు వివరించారు. గతంలో సిబిఆర్ సామర్థ్యం తక్కువగా ఉండేదని కానీ సీఎం జగన్ అధికారంలోకి వచ్చాక ఆర్‌ఆర్ ప్యాకేజీ కింద నిధులు విడుదల చేసి 20 టీఎంసీల నీటిని నిల్వ చేసే స్థాయికి రిజర్వాయర్ సామర్థ్యాన్ని పెంచారన్నారు. జగన్ మోహన్ రెడ్డి గురించి మాట్లాడేటప్పుడు రామగోపాల్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని, లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హితవు పలికారు. అసలైన రాయలసీమ ద్రోహి చంద్రబాబు అని ఆయనను వెనకేసుకొస్తున్న ఎమ్మెల్సీకి మాట్లాడే అర్హత లేదని పులివెందుల వైసీపీ నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కనక, ఈశ్వరయ్య, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

### 90 వసంతాలు పూర్తి చేసుకున్న
# అఖిల భారత కిసాన్ సభ

### జిల్లా రైతు సంఘం అధ్యక్షులు
### డి.చిన్నప్ప యాదవ్



**శింగనమల - సూర్య వాస్తవం:** అఖిల భారత కిసాన్ సభ 90 వసంతాల పూర్తి చేసుకున్న సందర్భంగా సింగనమల సిపిఐ కార్యాలయం దగ్గర సింగనమల నియోజకవర్గం సిపిఐ అధ్యక్షులు మధు యాదవ్ అధ్యక్షత వహించగా (ఏ ఐ కె ఎస్ )జెండాను ఎగురవేసిన రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి చిన్నప్ప యాదవ్ ఈ కార్యక్రమంలో చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ 1936 ఏప్రిల్ 11న ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో అఖిల భారత కిసాన్ సభ (ఏ ఐ కె ఎస్) ను స్థాపించినారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు స్వామి సహజ నంద సరస్వతి తొలి అధ్యక్షుడిగా రైతు బాంధవుడు ప్రొఫెసర్ ఎన్జీరంగాని ప్రధాన కార్యదర్శిగా ఆనాడు ఎన్నుకోవడం జరిగింది అయితే రైతాంగ ఉద్యమాల పునాది అంతకుముందే ఆంధ్రప్రదేశ్లో 1928 లో గుంటూరులో ఆంధ్ర రాష్ట్రంలో రైతు సంఘం ఏర్పడి రైతుల సమస్యలపై పోరాటాలు ఉధృతం చేసి భూమిశిస్తూ పెంపు జమిందార్ వ్యవస్థ రైతాంగ అప్పుల పై పెద్ద ఎత్తున పోరాటాలు ప్రారంభమైన చరిత్ర ఆంధ్రప్రదేశ్ కి దక్కు తుంది అందులో భాగంగా అనంతపురం జిల్లా అత్యంత వెనుకబడిన ప్రాంతం లో కూడా పోరాటాలు అప్పటినుండి నేటి వరకు ఉద్యమాలు కొనసాగుతూనే ఉన్నాయి. బ్రిటిష్ కాలం నుండి ఇంతవరకు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు లేక పంటలు సరిగా పండక వ్యవసాయంలో అప్పుల పాలై రైతులు ఆత్మహత్య చేసుకుంటుండగా వాటిని అధ్యయనం చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ వ్యవసాయ రంగాన్ని తూట్లు పొడుస్తూ ప్రభుత్వ పాలసీలు రైతులు, కౌలు రైతుల జీవితాలను నట్టేట ముంచుతున్నాయి అందువల్ల ఇండో అమెరికన్ ద్వైపాక్షిక ఒప్పందాన్ని రద్దు చేయాలి, 55 ఏళ్లు నిండిన రైతులకు కౌలు రైతులకు 10,000 పెన్షన్స్ సౌకర్యం కల్పించాలి ,స్వామినాథన్ కమిటీ సిఫార్సులు ప్రకారం మద్దతు ధరలు ప్రకటించాలి, వరి క్వింటాలకు 3000గా కేంద్రం ప్రకటించాలి, రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుగా 500 రూపాయలు బోనస్ ఇవ్వాలి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలి రైతులకు, కౌలు రైతులకు వడ్డీ లేని రుణాలు అందించాలి పేద మధ్యతరగతి రైతులకు వ్యవసాయంత్రం పరికరా లను 90% సబ్సిడీపై అందించాలి రైతులకు ఐదు లక్షల వరకు బీమా సౌకర్యం కల్పించి ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలి, 2013లో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలి, వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ కమిటీ ద్వారా కొనాలి ఆహార భద్రత చట్టాన్ని అమలు చేసి రైతుల కుటుంబాలకు ఇల్లు విద్యా వైద్యం లాంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలి అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ద్వారా డిమాండ్ చేస్తున్నాం అని చిన్నప్ప యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి చేనేత మధు,రైతు సంఘం సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, నారప్ప, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మునుస్వామి ,రూప్ల నాయక్, జయరాం నాయక్, దస్తగిరి, భాష, వెంకటేశు, అనుమప్ప, లక్ష్మయ్య, నారాయణ, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

### హత్యయత్నం కేసులో ముగ్గురు నిందితులు అరెస్ట్
# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు

### డి.ఎస్.పి మురళి నాయక్
### అర్బన్ సీఐ శ్రీరాం



**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణంలోని పడగొట్టిన పాత బస్టాండ్ సమీపంలో ఈ నెల 8వ తారీకు కలకలం రేపిన హత్యాయత్నం కేసును పోలీసులు వేగవంతంగా చేదించి ముగ్గురు నిందితులను అరెస్టు చేయడం జరిగిందని పులివెందుల డిఎస్పి మురళి నాయక్ పేర్కొన్నారు. వివరాలకు వెళితే పాత కక్షల నేపథ్యంలో జరిగిన ఈ దాడిలో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి వారి వద్ద నుంచి దాడికి ఉపయోగించిన కర్రలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగాశనివారం పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్లో పత్రికా విలేకరుల సమావేశంలో కేసు వివరాలను డిఎస్పి మీ మురళి నాయక్ పత్రికా ముఖంగా తెలియజేస్తూ ఇస్లాంపురంకు చెందిన ఇత్తల జగదీష్, భాకరాపురానికి చెందిన అల్లపాటి తిరుపాలు మధ్య రెండేళ్ల క్రితం అరటికాయల వ్యాపార హమాలీ అసోసియేషన్ ఏర్పాటు విషయంలో గొడవలు జరిగాయని అప్పట్లో పోలీసులు, పెద్దల సమక్షంలో రాజీ కుదిరినప్పటికీ, తిరుపాలు మనసులో కక్ష పెంచుకున్నాడని, ఈ నెల 8వ తేదీ రాత్రి 9:15 గంటల సమయంలో పట్టణంలోని ఒక బార్ వద్దజగదీష్, తిరుపాలు మధ్య మళ్ళీ మాట మాట పెరిగి రాత్రి 11 గంటల సమయంలో జగదీష్ పాత బస్టాండ్ వద్దకు రాగానే తిరుపాలు తన అనుచరులతో కలిసి జగదీష్‌పై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారన్నారు. ఈ దాడిలో జగదీష్‌కు తీవ్ర గాయాలవ్వగా, పోలీసులు బాధితుడిని కడప రిమ్స్‌కు తరలించి, సెక్షన్ 307 (హత్యాయత్నం) కింద కేసు నమోదు చేశారన్నారు. జిల్లా ఎస్పీ సెల్కే నచ్చికేత్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ మురళి పర్యవేక్షణలో సీఐ శ్రీరామ్, ఎస్సైలు మధుసూదన్ రెడ్డి, తిమోతి బృందం దర్యాప్తు చేపట్టింది. శనివారం ఉదయం పోలీసులకు అందిన సమాచారం మేరకు పాత కరెంటు ఆఫీస్ సమీపంలో మాటు వేసి ముగ్గురు నిందితులు అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. అల్లపాటి తిరుపాలు (34) గతంలో ఇతనిపై 7 జూదం కేసులు, అరిగెల విక్రమ్ ఇతను రౌడీషీటర్ గతంలో మహమ్మద్ రఫీ హత్య కేసులో కూడా నిందితుడు. కడిక శ్రీనివాసులు , ఇతనిపై కూడా రౌడీషీట్ , ఉండటమే కాకుండా పలు క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఈ కేసులో నిందితుడైన రౌడీషీటర్ చిన్నా పెనుగొండ తరుణ్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. ఇతని కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఇప్పటికే సబ్ డివిజన్ పరిధిలోని 478 మంది రౌడీషీటర్లు, అనుమానితులపై నిఘా ఉంచినట్లు పోలీసులు ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

## -పూలే గొప్ప సంఘసంస్కర్త, సామాజిక విప్లవ జ్యోతి
## - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె -సూర్య వాస్తవం :** మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త,సామాజిక విప్లవ జ్యోతి, సంఘ సేవకుడు అని రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కొనియాడారు. శనివారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు జ్యోతిరావు పూలే 200 జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ... 200 సంవత్సరాల క్రితం సమాజంలో అస్పృశ్యత, అంటరానితనం ఎక్కువగా ఉన్న రోజుల్లోనే అస్పృశ్యత నివారణ కోసం పూలే నిర్విరామ కృషి చేశారన్నారు. స్త్రీలకు,అణగారిన వర్గాల వారికి విద్య ఎందుకు అనే రోజుల్లోనే స్త్రీ విద్య వ్యాప్తికి, అణగారిన వర్గాల వారి ఉద్ధరణ కోసం పూలే కృషి చేశారు. భార్య సావిత్రిబాయితో కలిసి పూణేలో తొలి మహిళా పాఠశాలను నెలకొల్పాడు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఉద్యమించాడు. వితంతు వివాహాలను ప్రోత్సహించాడు. పూలే జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం, అనుసరణీయం,మార్గదర్శకం,స్ఫూర్తిదాయకం అని తులసి రెడ్డి కీర్తించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు బీగాల రామకృష్ణ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న,బండారు వెంకటేశు,నామా వినయ్,సతీష్, సాయి తదితరులు పాల్గొన్నారు.



**శింగనమల అనంతపురం నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో....** మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకై అహర్నిశలు కృషిచేసి, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ధీరశాలని అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులని జ్యోతిరావు పూలే సామాజిక విప్లవకారుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే కి నివాళులర్పించారు.



**భారతీయ జనతా పార్టీ పత్తికొండ పట్టణంలో...** స్థానిక పబ్లిక్ రీడింగ్ రూమ్ ఆవరణంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జ్‌గా హాజరైన ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలు మస్తాన్ బీ గారు, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి రామాంజనేయులు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా హాజరైన పత్తికొండ అసెంబ్లీ కో-కన్వీనర్ గోవర్ధన్ నాయుడు గారు మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే గారు సామాజిక సమానత్వం కోసం, విద్యా హక్కుల కోసం చేసిన కృషి దేశానికి ఆదర్శప్రాయమని తెలిపారు. పీడిత, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. అలాగే సమాజంలో వెనుకబడిన వర్గాలకు న్యాయం జరగాలంటే ప్రతి ఒక్కరూ పూలే గారి ఆలోచనలు, ఆశయాలను అనుసరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే గారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కిషన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండి మల్లికార్జున. బిజెపి అధికార ప్రతినిధి బ్రహ్మయ్య. పత్తికొండ బిజెపి మండల అధ్యక్షుడు కరణం నరేష్. ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు. ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు హరీష్ నాయక్. ఒబిసి ప్రధాన కార్యదర్శి భగవాన్ రావు. కరణం చంద్రన్న మండల కార్యదర్శి. కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సీసీ రంగన్న, నరసింహులు.గోపాలు. నారాయణ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



**వేంపల్లె స్థానిక పట్టణంలో....** మహాత్మ జ్యోతి రావు పూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి రవిశంకర్ కార్యాలయం ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనసేన నేత డాక్టర్ దాసరి రవిశంకర్ మాట్లాడుతూప్రతి సంవత్సరం ఏప్రిల్ 11వ తేదీన జ్యోతిబా పూలే జయంతిని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మహాత్మ జ్యోతిరావు పూలే ఒక గొప్ప సామాజిక సంఘ సంస్కర్తగా నిలిచారని, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. బాలికల విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన తొలి సంస్కర్తల్లో ఆయన ఒకరని, కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూ సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణకు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.అలాగే, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణ, కృష్ణమోహన్,గంగన్న,జగన్ తదితరులు పాల్గొన్నారు.



**నాయుడుపేటలో....** సామాజిక సంస్కర్త, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం సూళ్లూరుపేట నియోజకవర్గ అధ్యక్షుడు జువ్వలపాటి మస్తాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలకు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నెలవల రాజేష్, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్‌చార్జి మరియు నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ ఇతర కూటమి పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ విలేకరులతో మాట్లాడుతూ, సమాజంలో కుల వివక్షను నిర్మూలించడానికి, మహిళా విద్యాభివృద్ధి కోసం మహాత్మా జ్యోతిరావు పూలే మరియు సావిత్రిబాయి పూలే దంపతులు అపార కృషి చేశారని కొనియాడారు. విద్య ద్వారానే సమాజంలో సమానత్వం సాధ్యమని విశ్వసించి పోరాడిన మహనీయుడు పూలే అని ఆమె పేర్కొన్నారు. వారి ఆశయాలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు జువ్వలపాటి మస్తాన్ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ సహా పలువురు నాయకులకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు పేరంశెట్టి శ్రీరామ్ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు అవధానం సుధీర్, గూడూరు సుధీర్ రెడ్డి, జి.వి.ఆర్ నాయుడు, ఆమవరపు సత్యం, నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పోట్లపూడి రాజేష్, వినుకొండ ధనుంజయ, పలుకూరు ముత్యాలయ్య, నిత్య కృష్ణారెడ్డి, బల్లి ముత్యాలయ్య, చేవూరు చెంగయ్య, ఇమిడిసెట్టి వెంకటేశ్వర్లు, డి. సుబ్రహ్మణ్యం, ఎన్.వి. సురేంద్ర రెడ్డి, గుమ్మడి విజయభాస్కర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



**లక్కిరెడ్డిపల్లిలో...** విప్లవ పితా మహుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్ రాష్ట్ర అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ రెడ్డయ్య యాదవ్ పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనకు జ్యోతిరావు పూలే అలుపెరగని పోరాటం చేశారన్నారు. జ్యోతిరావు పూలే వారి జీవిత భాగస్వామ్యం కస్తూర్బా గాంధీతో కలిసి మహిళలను విద్యావంతురాలుగా తీర్చిదిద్దేందుకు పాఠశాల ప్రారంభించారని విద్య ప్రాముఖ్యతను సమాజానికి తెలియజేశారు. సామాజిక సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్, మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి, మండల మైనార్టీ నాయకుడు ఆరిపుల్ల బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు విజయభాస్కర్ మాజీ ఎంపీటీసీ గోవిందు వెంకటేష్, బిజెపి కృష్ణ, జెకే రెడ్డి, మసూద్,ముక్తార్ అహ్మద్, రిజ్వాన్,కావాలి ఆంజనేయులు, దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులేసు, వెంకటరమణ, ఏ టు జెడ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రొద్దుటూరు ఎపి ఎంఆర్పీఎస్ ఆధ్వ ర్యంలో...** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శనివారం పొద్దుటూరు బిసి సమైక్య ఆఫీస్ నందు ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు



వేసి ఘ నంగా జయంతి కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే అంటరానితనం నిర్మూలనకు, దేశంలో ప్రతి ఒక్కరికి చదువుకునే అవకాశం కల్పించాలని చెప్పి బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేసినటువంటి వ్యక్తి అలాగే మన భారత దేశ రాజ్యాంగ నిర్మాత అధ్యక్షులు అయినటువంటి బాబాసాహెబ్ అంబేద్కర్ కి కూడా దిశ దిక్సూచి నిర్దేశ అన్ని ఆయన నేర్పించడం జరిగిందని తెలిపారు. ఆయన అప్పట్లోనే అగ్రవర్ణ వాళ్ళ పైన పోరాటం చేయడం జరిగిందని అప్పట్లో రాజ్యాంగం అమల్లో లేకుండా బ్రిటిష్ కాలంలోనే అక్కడ ఉన్నటువంటి బ్రిటిష్ పాలకులను కావచ్చు అగ్రవర్ణాల వారిని కావచ్చు వ్యతిరేకించి వారి ప్రవర్తన సరిగ్గా లేదని చెప్పేసి ఆయన నిలదీసినటువంటి మహానుభావుడు ఆయన జయంతి వేడుకలు ప్రతి సంవత్సరం అందరు సుఖసంతోషాలతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తీట్ల రాజేష్ పూజారి పెద్దిరాజు ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ పాల్గొన్నారు.



**అన్నమయ్య బ్యూరో టీడీపీ కార్యాలయంలో ...** భారతదేశ సామాజిక న్యాయ ఉద్యమానికి పునాది వేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే గారి జయంతిని పురస్కరించుకుని అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని గాలివీడు రోడ్డులో ఉన్న టీడీపీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినట్లు రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పూలే విద్య, సమానత్వం, మహిళా సాధికారత కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని అన్నారు. "విద్యే నిజమైన ఆయుధం" అని నినదించి సమాజాన్ని చైతన్యపరిచిన గొప్ప దార్శనికుడు పూలే గారని కొనియాడారు. 1ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.



**ఉరవకొండ...** జనసేన పార్టీ ఇంచార్జ్ గౌతమ్ కుమార్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే భారతదేశపు గొప్ప సామాజిక సంస్కర్త, విప్లవకారుడు మరియు అణగారిన వర్గాల ఆశాజ్యోతి. జ్యోతిరావు పూలే ఏప్రిల్ 11, 1827న మహారాష్ట్రలోని పుణెలో జన్మించారు. వారి పూర్వీకులు తోటపని చేసేవారు కాబట్టి వారికి 'పూలే' అనే పేరు వచ్చింది. ఆయన చదువు మధ్యలో ఆగిపోయినప్పటికీ, పట్టుదలతో మళ్ళీ స్కాటిష్ మిషన్ స్కూల్లో చేరి ఆంగ్ల విద్యను అభ్యసించారు.



జ్యోతిరావు పూలే గొప్పతనానికి నిదర్శనం. ఆధునిక భారతదేశ చరిత్రలో దళిత, బహుజన, మహిళా హక్కుల కోసం పోరాడిన తొలి యోధుడు ఆయన అందుకే మనమందరం ఆయనకు ఉరవకొండ జనసేన పార్టీ తరపున ఘనంగా నివాళి అర్పిస్తున్నాము.

**కదిరి స్థానిక బైపాస్ రోడ్డు లో...** తొలి తరం నవ సమ సమాజ స్థాపన కొరకై గొడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన జ్యోతిరావు పూలే జయంతి ని పురస్కరించుకుని జ్యోతిరావు పూలే 200 జయంతిని పురస్కరించుకొని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక బైపాస్ రోడ్డు లో గల జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలానాటి పరిస్థితుల ప్రభావం పట్ల మహిళలకు విద్య అనవసరమని భావించిన మహాత్మా పూలే ,, నవ,సమాజాన్ని నిర్మాణ దిశగా మహిళల కు విద్య వికాసం కొరకు పాటుపడిన ఏకైక సామాజిక స్పృహ కలిగిన దాస్నికుడని కొనియాడారు, అంతేకాకుండా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నాటి నుండే పునాది వేసిన మహనీయుడని తెలియజేశారు, మహిళా సాధికారతకు నాడు జ్యోతిరావు పూలే బాటలు వేశారని కొనియాడారు, అనంతరం ఆయన అడుగుజాడల్లో స్వర్గీయ నందమూరి తారకరామారావు మహిళా రిజర్వేషన్లు, సాధికారత కొరకై ప్రభుత్వ చట్టబద్ధత కల్పిస్తూ మహిళా రిజర్వేషన్లను కల్పిస్తూ, మహిళలకు ఆస్తిలో సగభాగం వాటా హక్కును కల్పించిన మలితరం నాయకుడుగా చరిత్ర పుటల్లోకి ఎక్కాడానికి అభివర్ణించారు , అనంతరం, ఆయన ఆలోచనలకు మరింత ఊతమిస్తూ నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళా సాధికారత, అభివృద్ధి కొరకై మరిన్ని రిజర్వేషన్లను కల్పిస్తున్నారని ప్రశంసించారు, రానున్న రాజకీయ పరిణామాల దృశ్య చట్టసభలలో మహిళలకు మరిన్ని రిజర్వేషన్లను కల్పిస్తున్నారని పేర్కొన్నారు , అనంతరం మహిళా మణులకు రిజర్వేషన్లకు ఊతమిస్తూ వారి అభ్యున్నతికి పాటుపడే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కే ఎస్ బహావుద్దీన్, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, ఎస్సీ సెల్ నాయకులు రాజశేఖర్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు మోపురి చంద్రశేఖర్ బిజెపి నాయకులు తలుపుల గంగాధర్, తాజా మాజీ కౌన్సిలర్ లు కొలిమి జిలాన్, మాజీ కౌన్సిలర్ తజ్ముల్, బిజెపి మైనారిటీ నాయకులు, సాదిక్ భాషా జయరాజ్, జనసేన నాయకురాలు అనురాధ, తెదేపా ఎస్సీ సెల్ నాయకురాలు ప్రేమలత, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు
# సౌర వెలుగులతో నింపడానికి కూటమి ప్రభుత్వం కృషి



**రాయచోటి నియోజకవర్గంలో**

**తొలి దశలో 2,784 ఎస్సీ ఎస్టీ గృహాలకు**

**సోలార్ రూఫ్‌టాప్ యూనిట్లు మంజూరు**

**ఒక్కో యూనిట్‌కు రూ.1.20 లక్షల వ్యయంతో..**

**తొలి దశలో రూ.33.40 కోట్ల వ్యయం**

**రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖామాత్యులు**

**మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**సూర్య ఘర్ పథకం ద్వారా...**

**పర్యావరణ పరిరక్షణతో పాటు స్థిరమైన అభివృద్ధి**

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** ఎస్సీ, ఎస్టీ పేదల ఇళ్లను సౌర వెలుగులతో నింపి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతతో కృషి చేస్తోందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖామాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండలం దేవగుడిపల్లె గ్రామంలోని బాపూజీ నగర్‌లో ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారుల గృహాలకు పీఎం సూర్యఘర్ పథకం కింద అమర్చిన 2 కిలోవాట్ సామర్థ్యం గల సోలార్ రూఫ్‌టాప్ యూనిట్లను రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖామాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా 36 మంది లబ్ధిదారుల గృహాలపై ఏర్పాటు చేసిన సౌర విద్యుత్ యూనిట్లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ... రాయచోటి డివిజన్ లోని ఆరు మండలాల్లో తొలి దశలో 2,784 మంది. ఇప్పటికే వంద ఇళ్లపై వీటి ఏర్పాటు పూర్తయింది. చిన్నమండెం మండలంలో 68 పూర్తయ్యాయి. దేవగుడిపల్లె గ్రామం బాపూజీనగర్ కాలనీలో 36 కుటుంబాల ఇళ్లపై అన్ని పనులు పూర్తిచేశారు. ఎస్సీ, ఎస్టీ గృహాలకు 200 యూనిట్ల విద్యుత్తును ఉచితంగా ప్రభుత్వం సరఫరా చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ స్వావలంబన సాధనలో ఈ పథకం కీలకంగా మారుతుందని పేర్కొన్నారు. ప్రతి గృహానికి 2 కిలోవాట్ సామర్థ్యం గల సోలార్ యూనిట్ ఏర్పాటు చేయడం ద్వారా కుటుంబాలకు నెలవారీ విద్యుత్ ఖర్చులు తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని తెలిపారు. రాయచోటి నియోజకవర్గంలో మొత్తం 8,256 మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు ఉండగా, తొలి దశలో 2,784 ఎస్సీ ఎస్టీ గృహాలకు సోలార్ రూఫ్‌టాప్ యూనిట్లు మంజూరు చేయబడ్డాయని, మొత్తం 5.568 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం ఏర్పడనుందని మంత్రి వివరించారు. ఒక్కో యూనిట్‌కు సుమారు రూ.1.20 లక్షల వ్యయంతో, తొలి దశలో రూ.33.40 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టు అమలు అవుతోందన్నారు. చిన్నమండెం మండలంలో 968 మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులలో 473 గృహాలకు సోలార్ యూనిట్లు మంజూరు చేయగా, అందులో 75 యూని ట్లు ఇప్పటికే పూర్తి చేయబడ్డా యని తెలిపారు. బాపూజీనగర్ కాలనీలో మొత్తం 83 మంది వినియోగదారులలో 36 గృహాలకు సోలార్ యూనిట్లు పూర్తిచేసి, 72 కిలోవాట్ల విద్యుత్ సామర్థ్యం ఏర్పాటు చేయబడిందని, దీనికి రూ.43.20 లక్షల వ్యయం జరిగినట్లు వెల్లడించారు. సూర్య ఘర్ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా తమ ఇండ్లపై సోలార్ రూఫ్ టాప్ అమర్చుకొని విద్యుత్తును ఆదా చేసుకోవడంతో పాటు, మిగులు విద్యుత్తును గ్రిడ్ కు అమ్మడం ద్వారా ఆర్థిక లబ్ధి కూడా పొందవచ్చునన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడు తూ... పీఎం సూర్యఘర్ పథకం గ్రామీణ ప్రజల జీవితా ల్లో ఆర్థిక భారం తగ్గిస్తూ, శాశ్వత విద్యుత్ పరిష్కారాన్ని అందిస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి కుటుంబం వినియోగించుకోవాలని, అధికార యంత్రాంగం సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పునరుత్పాదక శక్తి వినియోగాన్ని విస్తరించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలించిన
## ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం :** మైదుకూరు రోడ్డులో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ లో నూతనంగా జరుగుతున్న పనులను పరిశీలించి త్వరలోనే పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ గంగాధర్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, తలారి రమేష్ గారు, బొర్రా రామాంజనేయులు, దుగ్గిరెడ్డి రఘునాథ్ రెడ్డి, జిసి పుల్లయ్య, గోకుల్ నగర్ రమణ, కొట్టాల జగన్ మోహన్ రెడ్డి, తాళ్ళప్రొద్దుటూరు శ్రీనివాసుల రెడ్డి, వెలవలి మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మజ్యోతిరావు పూలే విగ్రహానికి
# నివాళులు అర్పించిన నంద్యాల ఎమ్మెల్యే



**ప్రొద్దుటూరు ఏప్రిల్ 11 సూర్య వాస్తవం :** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గం నందు మైదుకూరు రోడ్డు ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప సంస్కర్త పూలే అన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని నమ్మి, 1848లోనే బాలికల కోసం,వెనుకబడిన వర్గాల కోసం పాఠశాలలను ప్రారంభించిన విద్యా విప్లవకారుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. అస్పృశ్యత, కుల వివక్ష వంటి సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం, సావిత్రిబాయి పూలే తో కలిసి విద్యావికాసానికి చేసిన కృషి అజరామరం. సామాజిక సమానత్వమే లక్ష్యంగా ఆయన స్థాపించిన 'సత్యశోధక సమాజ్' ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మన ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. మహాత్మ పూలే ఆశయాలను గౌరవిస్తూ, ఆయన చూపిన బాటలో నడుస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి మనమందరం పునరంకితం అవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చుల పుల్లయ్య, రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహమ్మద్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, టిడిపి కడప పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వై.యస్ జబీవుల్లా, పార్లమెంట్ అధికార ప్రతినిధి ఘంటసాల వెంకటేశ్వర్లు, పార్లమెంట్ కార్యదర్శి తలారి పుల్లయ్య, పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, వద్ది బాలుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామి రెడ్డి, బచ్చల ప్రతాప్, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు నరేంద్ర, జనసేన సుంకర మురళీ, జనసేన మాజీ కౌన్సిలర్ గౌస్, జనసేన జిలాన్ బాషా, మాజీ కౌన్సిలర్లు, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి



**ఉరవకొండ- సూర్య వాస్తవం :** వైస్సార్సీపీ ఇంచార్జ్ ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి మీడియా తో మాట్లాడుతూ సామాజిక విప్లవకారుడు కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి, అణగారిన వర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ధీశాలి, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు. అర్పిద్దాం."విద్య లేకపోతే మతి పోతుంది, మతి లేకపోతే నీతి తప్పుతుంది, నీతి లేకపోతే ప్రగతి ఆగుతుంది. ఈ సత్యాన్ని ప్రపంచానికి చాటిన విద్యారంగ మార్గదర్శి పూలే. భారతదేశంలో మహిళల కోసం మొదటి పాఠశాలను స్థాపించి, స్త్రీ విద్యకు పునాది వేసిన యుగపురుషుడు జ్యోతిరావు పూలే. ఆయన ఆశయాలను కొనసాగిద్దాం. సత్యం, సమానత్వం మరియు మానవత్వం పునాదిగా సమాజాన్ని నిర్మించాలని కలలుగన్న పూలే స్ఫూర్తితో ముందుకు సాగుదాం.

# పూలే ఆశయ సాధనే లక్ష్యం
### జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి



**పులివెందుల - సూర్య వాస్తవం:** సమాజంలో అణగారిన వర్గాల ఆశాజ్యోతి, గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మారెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూలి .. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, దళిత బహుజనుల హక్కుల కోసం, మహిళా విద్యాభివృద్ధి కోసం పూలే చేసిన విశేష కృషిని, ఆయన చేసిన పోరాటాలను కొనియాడారు. కుల వివక్ష లేని సమానత్వ సమాజ స్థాపన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు పూలే అని కీర్తించారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, బడుగు బలహీన వర్గాల ఆశయ సాధనకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజుల్లో పేద ప్రజల సంక్షేమానికి మరింత కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

**అన్నా చెల్లెలి అనుబంధానికి అర్థం తెలియని షర్మిల**

## జగనన్న లాంటి అన్న
## నీకు దొరకడం పూర్వజన్మ సుకృతం



**పులివెందుల - సూర్య వాస్తవం:** అన్నా చెల్లెలి అనుబంధానికి అర్థం తెలియని షర్మిల కళంకం తెస్తుందని జగన్మోహన్ రెడ్డి లాంటి అన్న దొరకడం షర్మిల చేసుకున్న పూర్వజన్మ సుకృతమని, పులివెందుల మాజీ కౌన్సిలర్స్ లక్ష్మీ భార్గవి, లక్ష్మీ ప్రసన్న కాంతమ్మ, వైసిపి మహిళలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం పత్రిక ముఖంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి పై నీలాంటి వారంతా ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా , అక్రమ కేసులు పెట్టిన,కుట్రలు ఛేదించుకొని,అన్నింటిని తట్టుకొని జిల్లా ప్రజలకు, జిల్లా రైతులకు ఒక ధైర్యం, ఒక భరోసా, ఒక బలం అని జిల్లా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ని నువ్వు కొంగు పట్టుకొని జిల్లా అంత తిరిగి ఆయన పై బురద చల్లే ప్రయత్నం చేసిన, ఆయన ప్రతిష్ట దిగజార్చాలనే ప్రయత్నం చేసిన ప్రజలు ఎంపీ గా పదవి కల్పించి ఆదర అభిమానులతో ఆదరిస్తున్నారన్నారు. నిన్న ఖాజీపేటలో పట్టపగలే ముక్కుపచ్చలారని ఆడపిల్లను దారుణంగా గొంతు కోసి హత్య చేశారు,ఆంధ్ర రాష్ట్రం లో ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయింది. కూటమి ప్రభుత్వ పెద్దలు భాదితులకు అండగా కాకుండా నేరస్తులకు అండగా నిలవడం బాధాకరం, షర్మిల ఆడబిడ్డలకు జరుగుతున్న అన్యాయంపై ఒక్క మాట మాట్లాడటం లేదు, షర్మిల కేవలం స్వార్థం కోసం ఆస్తి కోసమే జగన్ పై ఆరోపణలు చేస్తున్నారు. జగన్ అన్న మావిగన్ ఆలోచనను అయిదున్నర కోట్ల మంది ప్రజలు హర్షిస్తుంటే షర్మిల జోక్ అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్ చెల్లివి , దివంగత నేత వైయస్సార్ కుమార్తెవ్ కాబట్టే నీకు గౌరవం ఇస్తున్నాం, ఇకమీదట జగన్ మోహన్ రెడ్డి మీద అవినాష్ రెడ్డి మీద అనవసర ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. వైయస్సార్ పేరును ఫైర్ లో చేర్చిన కాంగ్రెస్ పార్టీ లో ఉంటూ వైయస్సార్ ను విమర్శించే కూటమి పార్టీ కి మద్దతు ఇవ్వడం నీ నీచ రాజకీయాలకు పరాకాష్ట అని హితవు పలికారు. ఈకార్యక్రమం వైసిపి మహిళా నేతలు ఇమాంభీ, సలీమా తదితరులు పాల్గొన్నారు.

**రాయలసీమకు జగన్ చేసిన మేలేంటి?**

# చర్చకు సిద్ధమా?

### - వైసీపీకి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సవాల్



**పులివెందుల - సూర్య వాస్తవం:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి రాయలసీమకు చేసిన అభివృద్ధిపై టీడీపీ శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాయలసీమ ప్రయోజనాల విషయంలో జగన్ సీమ ద్రోహిగా వ్యవహరించారని ఆయన విమర్శించారు. చంద్రబాబు నాయుడు కంటే జగన్ మోహన్ రెడ్డి రాయలసీమకు ఎక్కువ మేలు చేశారని నిరూపిస్తే తాను తన పదవికి రాజీనామా చేయడానికి సిద్ధమని భూమిరెడ్డి సవాల్ విసిరారు. వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాలతో గ్రామాల్లోకి వస్తే, వారిని నిలదీసి తరిమికొట్టాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం విషయంలో జగన్ సర్కార్ అనుసరించిన తీరును ఆయన తప్పుబట్టారు. రాయలసీమ ఎత్తిపోతల పథకానికి గ్రీన్ ట్రిబ్యునల్ స్టే ఇస్తే,దానిని ఎత్తివేయించడంలో జగన్ ఎందుకు విఫలమయ్యారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సొంత బాబాయ్ హత్య కేసు నిందితుల బెయిల్ కోసం, అక్రమాస్తుల కేసుల వాదనల కోసం,టీడీపీ నేతలపై కక్ష సాధింపు చర్యల కోసం లాయర్లకు కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన జగన్ రాయలసీమ ప్రాజెక్టుల కోసం ఎంత ఖర్చు చేశారని నిలదీశారు. రాయలసీమ అభివృద్ధిపై సీమలో ఎక్కడైనా ఏ వేదిక పైనైనా చర్చకు తాను సిద్ధమని భూమిరెడ్డి ప్రకటించారు. ప్రశ్నించాల్సింది చంద్రబాబు నాయుడు ని కాదు సీమ ప్రాజెక్టులను గాలికొదిలేసి ద్రోహం చేసిన జగన్ మోహన్ రెడ్డిని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ పాలనలో సీమకు జరిగిన అన్యాయాన్ని, జగన్ కేవలం తన స్వార్థం కోసమే అధికారాన్ని వాడుకున్నారని, రాయలసీమ ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కారని మండిపడ్డారు.

## నిడివెల్ల ఆంజనేయ స్వామికి విశేష పూజలు



**సింహాద్రిపురం - సూర్య వాస్తవం:** సింహాద్రిపురం మండలం నిడివెల్ల గ్రామంలో కొలువై ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంలో చైత్ర మాసం బహుళ పక్షం నవమి శనివారం సందర్భంగా ఆలయ అర్చకులు మధుసూదన్ శర్మ స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయాస్తమాన స్వామి మూల విరాట్ ను జలంతో అభిషేకించారు. అనంతరం పంచామృతాభిషేకం, అష్టోత్రనామా వళి, కుంకుమార్చన, ఆకు పూజ, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఉదయం సాయంకాలం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు .ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## తొలిజ భవాని అమ్మవారి గుడి ప్రారంభోత్సవం

### కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు కందికుంట



**సూర్య వాస్తవం-తనకల్లు:** శ్రీ సత్య సాయిజిల్లా మండల పరిధి లో ని రెడ్డివారి పల్లి తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన తొలిజ భవాని అమ్మవారి గుడి ప్రారంభోత్సవం పూజ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ తనకల్లు మండలం నాయకులు,గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు

## ప్యాపిలిలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి



**ప్యాపిలి -సూర్య వాస్తవం:** ప్యాపిలి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం మహాత్మా జ్యోతిబా పూలే గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిబా పూలే సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, విద్యా విస్తరణకు చేసిన సేవలు అమూల్యమని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాత్మా జ్యోతిబా పూలే గారికి ఘన నివాళులు అర్పించారు.

## ఘనంగా ప్రభుత్వ పాఠశాలల వార్షికోత్సవం



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** స్థానిక శ్రీనివాసనగర్లో శనివారం ప్రభుత్వ పాఠశాలల వార్షికోత్సవం మాజీ కౌన్సిలర్ జిలాని భాష ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పౌరపాలిక ఉర్దూ ప్రాథమిక పాఠశాల, పురపాలక తెలుగు ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి కమిషనర్ రవి చంద్రారెడ్డి మాట్లాడుతూ విద్య అంటే కేవలం ప్రైవేట్ పాఠశాలల్లో ప్రస్తుత రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో కూడా నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి శోభారాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చక్కగా విద్య వసతులు ఉన్నాయని తల్లిదండ్రులు విద్యార్థులను క్రమం తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపి మంచి ఫలితాలు పొందాలన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇలాంటి ప్రోత్సాహకర కార్యక్రమాలు నిర్వహించడం మాజీ కౌన్సిలర్ జిలాని భాషను కొనియాడారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కల్చరల్ ప్రోగ్రామ్ విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సావిత్రమ్మ,హెచ్ఎంలు హిమబిందు,శ్రీనివాసులు, పాఠశాలల యాజమాన్య కమిటీలు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలేకు నివాళులర్పించిన ఎన్జీవో ఉద్యోగుల సంఘం

**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ప్రొద్దుటూరు ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ కూడలి వద్ద ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు



సమర్పించి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు రామసుబ్బయ్య యాదవ్, జాతీయ బీసీ సమైక్య అదనపు కార్యదర్శి కృష్ణ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు దేవానంద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగమల్ల శంకర్ తదితర ఎన్జీవో సభ్యులు పాల్గొన్నారు.

### అణగారిన వర్గాల ఆశాజ్యోతి... సామాజిక అసమానతలును

# ఛేదించిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే

### - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**కుల వ్యవస్థ నిర్మూలన.. స్త్రీ విద్యకు పాటుపడిన మహనీయుడు ఎమ్మెల్యే షాజహాన్ భాష**

**అన్నమయ్య - బ్యూరో సూర్య వాస్తవం:** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సామాజిక అసమానతలును రూపుమాపేందుకు జీవితాన్ని ధారపోసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడలే స్ఫూర్తిగా పయనిద్దామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. శనివారం ఉదయం మదనపల్లి కలెక్టరేట్లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో... మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి కలెక్టర్, మదనపల్లి శాసన సభ్యులు షాజహాన్ భాష, డిఆర్ఓ, అధికారులు, వివిధ బిసి సంఘ నాయకులు, ప్రతినిధులు పూలమాలు పుష్పాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ..... మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సామాజిక సంస్కర్త, విద్యా సంచాల కుడు మరియు సమానత్వ పోరాట యోధుడన్నారు. ఆయన జీవితమంతా అణగారిన వర్గాల అభ్యున్నతికి అంకితమైందని, సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు నిరం తరం కృషి చేసిన మహనీయుడని కొని యాడారు. అలాగే 1848లో భారత దేశంలో తొలి బాలికల పాఠశాలను స్థాపించడం ద్వారా మహిళా విద్యకు నూతన దిశను చూపారని చెప్పారు. ఆ కాలంలో మహిళా విద్యపై ఉన్న అపోహలు, భయాలను తట్టుకుని ముందుకు సాగడం ఆయన ధైర్యసాహసాలకు నిదర్శనమన్నారు. వితంతువుల పునర్వివాహం, వితంతువుల విద్య, వారి గౌరవప్రదమైన జీవనం కోసం తీసుకున్న చర్యలు ఆ కాలంలో విప్లవాత్మక సంస్కరణలుగా నిలిచాయని పేర్కొన్నా రు. భర్త మరణిం చిన మహిళలు జీవితాంతం బాధల్లోనే ఉండాలని భావించిన సమాజంలో, వారికి కొత్త జీవితం ఇవ్వాలని పూలే చేసిన ప్రయత్నాలు ఎంతో గొప్పవని వివరించారు. అలాగే అంటరానితనం అనే సామాజిక రుగ్మత నిర్మూలించేందుకు మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన కృషి అపూర్వమని చెప్పారు. కులవివక్ష వంటి సమస్యలు సమాజాన్ని విభజించే ప్రమాదకర అంశాలని గుర్తించి, సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన పునాది వేశారని తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గం సమానంగా జీవించే హక్కు కలిగి ఉందనే సందేశాన్ని ఆయన విస్తృతంగా ప్రచారం చేశారని, ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే షాజహాన్ భాష మాట్లాడుతూ... కుల వ్యవస్థ నిర్మూలన.. స్త్రీ విద్యకు పాటుపడిన మహనీయుడన్నారు. విద్య సమాజ అభివృద్ధికి ప్రధాన ఆయుధమని పూలే విశ్వసించారని, ప్రతి ఒక్కరు విద్యను పొందేలా చేయడం ద్వారా సమాజంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన నిరూపించారని పేర్కొన్నారు. అప్పటి ప్రతికూల పరిస్థితుల్లో విద్య కోసం పోరాడటం ఆయన దూరదృష్టికి నిదర్శనమన్నారు. సమానత్వం, విద్య, సామాజిక న్యాయం, మహిళా సాధికారత వంటి విలువలను సమాజంలో మరింతగా వ్యాప్తి చేయాలని కోరారు. వారి ఆశయాలు ప్రతి తరానికి



మార్గదర్శకమని, వాటిని కొనసాగించడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. చంద్రశేఖర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి తేజస్విని, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.ఎం.ప్రవీణ్ తాజ్, జంగం కార్పొరేషన్ చైర్మన్ చంద్రశేఖర్, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ భావన, పాలయకరి చైర్మన్ నాగేశ్వర్ నాయుడు, బీసీ సంఘం నాయకులు బోడెం రాజశేఖర్, గంగులప్ప, సుబ్రహ్మణ్యం, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### నారాయణ పాఠశాలలో

# ఘనంగా పట్టభద్ర ప్రధానోత్సవ కార్యక్రమం

**కదిరి - సూర్య వాస్తవం:** పట్టణంలోని నారాయణ పాఠశాలలో 2025– 26 సంవత్సరానికి గాను విద్యార్థినీ విద్యార్థుల పట్టభద్రుల పట్టా ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, నారాయణ పాఠశాలల ఏజీఎం పఠాన్ సర్ఫరాజ్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు, తొలుత విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో అరరించాయి,, చిన్నారుల ఆటపాటలతో హుషారు ఎత్తించారు, పాఠశాల ప్రాంగణం హర్షద్వానాలతో మారు మ్రోగిపోయాయి, అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం వేదిక పైనున్న విద్యార్థిని విద్యార్థుల కు పట్టభద్ర ప్రదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా నారాయణ పాఠశాలల ఏజీఎం మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల కు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన కల్పిస్తూ ఉన్నత విద్య పట్ల ఆసక్తి నీ పెంపొందిస్తూ తర్ఫీదును ఇస్తున్నామని తెలియజేశారు, విద్యార్థి విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత విద్య అభ్యసించే విధంగా అవగాహన పెం పొం ది స్తు న్నా మ ని పేర్కొన్నారు, అనంతరం ఉత్తమ విద్య ను అభ్యసించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల కు, విద్యార్థులకు అవార్డు ను అందజేశారు, అనంతరం ఉత్తమ ప్రశంసా పత్రాలను విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు, ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాలల కోఆర్డినేటర్ రెడ్డి హరిత, ప్రీ ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ రెహానా, హై స్కూల్ కోఆర్డినేటర్ పురుషోత్తం రెడ్డి, పాఠశాల అకాడమిక్ డీన్ జి విష్ణువర్ధన్ రెడ్డి, ఏవో జక్రియ, ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపల్ నియామత్, ఈ కిడ్జ వైస్ ప్రిన్సిపల్ సారా, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## మహాత్మ జ్యోతిరావు పూలే ఘన నివాళి

**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు చంద్రఓబుల్ రెడ్డి మరియు మండల ఓబీసీ అధ్యక్షులు సారె రామానాయుడు ఆధ్వర్యం లో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఫోటోకు పూలమాలవేసి



ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో కుల వివక్షంపై మొట్టమొదటి పోరాటం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. జ్యోతిరావు పూలే 1827 సంవత్సరం ఏప్రిల్ 11వ తేదీన మహారాష్ట్రలో జన్మించారు 1890 నవంబర్ 28 న మరణించారు కుల వ్యవస్థను వ్యతిరేకిస్తూ గులాం గిరి వంటి ప్రసిద్ధ గ్రంథాలు గాంధీజీ కంటే ముందే మహాత్మాగా గౌరవించబడ్డారు అని అన్నారు.జ్యోతిరావు పూలే నాకు స్ఫూర్తి ప్రదాత అని అంబేద్కర్ తెలియజేయడం జరిగింది జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే చేత 1848వ సంవత్సరం మహిళల కోసంపాఠశాలను ఏర్పాటు చేయడం జరిగింది మహిళలు చదువుకుంటే దేశం బాగుపడుతుంది అని నమ్మిన వ్యక్తి జ్యోతిరావు పూలే 1873వ సంవత్సరం సత్యశోధక సమాజం అనే సంస్థను స్థాపించి ఇంకా ఎన్నో సేవలు పోరాటాలు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రకాంతం ఈశ్వరయ్య, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి చిన్న గురయ్య పాల్గొన్నారు.

### ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి సందర్భంగా

## మంత్రుల చేత నాగేశ్వరరావు యాదవ్ కు ఘన సన్మానం



**కర్నూల్- సూర్య వాస్తవం:** మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలు , తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం, మహాత్మా జ్యోతిరావు పూలే రాష్ట్ర స్థాయి జయంతి కార్యక్రమంలో శనివారం, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై, నాగేశ్వరావు యాదవ్ జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, యలగాల నూకానమ్మ యాదవ్ ని బిసి మంత్రులు సావితమ్మ కింజరాపు అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్ కొల్లు రవీంద్ర ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ; అధికార ఉన్న లేకపోయిన అనునిత్యం బిసిల కోసం బిసిలకు రావలసిన వాటాలు కోసం నూకానమ్మ యాదవ్, నాగేశ్వరావు చేసే పోరాటం చరిత్రలో నిలిచిపోతుంది. కాబట్టే ఈ సత్కారం అని అన్నారు.ఈ సందర్భంగా నాగేశ్వరావు, నూకానమ్మ మాట్లాడుతూ సామాజిక సమానత్వం, విద్యా విస్తరణ కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలేలి వారి ఆలోచనలు సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకం. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాన అవకాశాలతో సమ సమాజ నిర్మాణం కోసం మనందరం కృషి చేయాలని, బడుగుల జీవిత ల్లో వెలుగులు నింపే విధంగా బిసిల అభివృద్ధి సంక్షేమం రాజ్యాధికారం కోసం ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి మధ్య వారాధిగా ఉంటాము అని తెలియజేశారు

# టాలీవుడ్ కు గట్టి సవాళ్లు.. ప్రభావం ఎంత?




తెలుగు సినిమా పరిశ్రమకు 2026 సంవత్సరం ఆశించినంతగా కలిసి రావడం లేదని చెప్పాలి. భారీ అంచనాలతో వచ్చిన పలు పెద్ద చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలు సాధించకపోవడం, చిన్న నిర్మాతలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవడం, థియేటర్ వ్యవస్థలో మార్పులపై వివాదాలు తలెత్తడం వంటి అంశాలు టాలీవుడ్ ను కుదిపేస్తున్నాయి.

మొదటగా.. హై బడ్జెట్ సినిమాల విషయానికి వస్తే, స్టార్ హీరోలతో, అత్యాధునిక సాంకేతికతతో తెరకెక్కించిన సినిమాలు కూడా ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేకపోతున్నాయి. కథలో కొత్తదనం లేకపోవడం, పాత తరహా కమర్షియల్ ఫార్ములాలకే పరిమితమవడం వల్ల ప్రేక్షకులు ఆసక్తి చూపడం తగ్గిందని చెప్పాలి. భారీ ఖర్చులతో తీసిన సినిమాలు కలెక్షన్లు రాబట్టలేకపోవడంతో నిర్మాతలు నష్టాలు చవిచూస్తున్నారు.

ఇక చిన్న సినిమాల పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. ఓటీటీ విడుదలలపై అమలులో ఉన్న 8 వారాల గ్యాప్ చిన్న నిర్మాతలకు పెద్ద సమస్యగా మారింది. థియేటర్లలో సినిమా పెద్దగా ఆడకపోతే వెంటనే ఓటీటీకి ఇచ్చి కొంత మేరకు నష్టాలను పూడ్చుకునే అవకాశం ఉండేది. కానీ ఇప్పుడు ఆ గ్యాప్ కారణంగా ఓటీటీ సంస్థలు కూడా సినిమాలపై ఎక్కువ మొత్తాలు పెట్టడానికి ముందుకు రావడం లేదు.

దీంతో చిన్న సినిమాలు విడుదలకు ముందే ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. మరోవైపు థియేటర్ వ్యవస్థలో పర్సెంటేజ్ వర్సెస్ రెంటల్ విధానంపై వివాదం మరింత తీవ్రతరం అవుతోంది. ఎగ్జిబిటర్లు పర్సెంటేజ్ విధానాన్ని అమలు చేయాలని కోరుతుండగా, నిర్మాతలు మాత్రం అద్దె విధానానికే కట్టుబడి ఉండాలని స్పష్టం చేస్తున్నారు. పెద్ద నిర్మాతలు ఆ విషయంలో కఠిన వైఖరి అవలంబించడం వల్ల థియేటర్ యజమానులు, పంపిణీదారుల మధ్య విభేదాలు పెరుగుతున్నాయి.

ఇదే పరిస్థితి కొనసాగితే ఎగ్జిబిషన్ వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అదే సమయంలో కొన్ని సినిమాలు కాన్సెప్ట్ పేరుతో అతి వయొలెన్స్ సన్నివేశాలతో ప్రేక్షకుల ముందుకు రావడం కూడా విమర్శలకు దారి తీస్తోంది. కథకు అవసరమైన స్థాయిని దాటే హింసాత్మక దృశ్యాలు, లాజిక్ కు అందని కథాంశాలు ప్రేక్షకులను విసిగిస్తున్నాయి.

ఫలితంగా ఇలాంటి సినిమాలు ప్రేక్షకుల నుంచి నెగిటివ్ రిజల్ట్ ను ఎదుర్కొంటున్నాయి. మొత్తానికి, కథల ఎంపికలో కొత్తదనం లేకపోవడం, వ్యాపార విధానాల్లో స్పష్టత లేకపోవడం, ఓటీటీ విధానాలు, థియేటర్ వ్యవస్థలో మార్పులు వంటి అంశాలు కలిసి టాలీవుడ్ ను ప్రస్తుతం నిరాశ పరిస్థితిలోకి నెట్టాయి. ఆ పరిస్థితులను అధిగమించడానికి నిర్మాతలు, దర్శకులు, ఎగ్జిబిటర్లు కలిసి సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు.

# తారక్ డ్రాగన్.. టోవినో ప్లేస్‌లో ఎవరు?

యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్, సెన్సేషనల్ దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ ప్రస్తుతం టాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారింది. ఇంటర్నేషనల్ రేంజ్ లో పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపుదిద్దుకుంటున్న ఆ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.



అయితే ఆ చిత్రానికి సంబంధించిన తాజా అప్డేట్ ఇప్పుడు ఆసక్తి రేకెత్తిస్తోంది. సినిమాలో పవర్ ఫుల్ విలన్ పాత్ర కోసం మలయాళ నటుడు టోవినో థామస్ పేరు గతంలో వినిపించింది. కానీ తాజాగా ఆయన ఆ ప్రాజెక్టు నుంచి తప్పుకున్నట్లు రీసెంట్ గా స్వయంగా వెల్లడించడం గమనార్హం. ఆ నిర్ణయం తీసుకోవడానికి పర్సనల్ తోపాటు ప్రొఫెషనల్ రీజన్స్ ఉన్నాయని తెలిపారు. టోవినో తప్పుకోవడంతో ఇప్పుడు ఆ కీలక పాత్ర కోసం మరో స్టార్ ను రంగంలోకి దించేందుకు మూవీ టీమ్ ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. ముఖ్యంగా ఒక ప్రముఖ బాలీవుడ్ నటుడితో చర్చలు జరుగుతున్నాయని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అయితే ఆ నటుడు ఎవరు అన్నదానిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. త్వరలో ప్రకటించనున్నారని సమాచారం.

విలన్ రోల్ మార్పుతో డ్రాగన్ సినిమాపై మరింత ఆసక్తి పెరిగింది. ఇప్పటికే భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న ఆ చిత్రం, తాజా పరిణామాలతో మరింత హైప్ సొంతం చేసుకుంటోంది. ప్రశాంత్ నీల్ మార్క్ మాస్ ఎలిమెంట్స్, ఎన్టీఆర్ పవర్ ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్ కలిస్తే ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించే అవకాశాలు ఉన్నాయని అంచనాలు వెలువడుతున్నాయి.

అయితే దేవర వంటి భారీ విజయానంతరం ఎన్టీఆర్ నటిస్తున్న సినిమా కావడం, సలార్ తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్న ప్రాజెక్ట్ కావడం డ్రాగన్ పై ఓ రేంజ్ లో అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా ప్రశాంత్ నీల్ తన హీరోలను ఎలివేట్ చేసే స్టైల్ కు అభిమానులు ఫిదా అవుతుంటారు. ఈ నేపథ్యంలో తారక్ ను సినిమాలో ఎలా చూపిస్తారో అన్న ఆసక్తి అందరిలోనూ కనిపిస్తోంది.

ఇక చిత్రంలో ఎన్టీఆర్ సరసన కన్నడ నటి రుక్మిణీ వసంత్ కథానాయికగా నటిస్తోంది. కీలక పాత్రలో బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్ కపూర్ కనిపించనున్నారు. సంగీత బాధ్యతలు రవి బస్రూర్ నిర్వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఆ సినిమా నుంచి ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా మే 20న ఫస్ట్ లుక్ టీజర్ విడుదల చేసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. మొత్తానికి, తారక్- నీల్ కాంబోలో వస్తున్న ప్రాజెక్ట్ పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. కొత్త అప్డేట్స్ ఆసక్తికరంగా మారుతున్నాయి. ఇప్పుడు విలన్ గా ఎవరిని ఎంపిక చేశారన్నది తెలియాలంటే వేచి చూడాలి.



# చెపాక్‌లో సంజూ శాంసన్ మెరుపు సెంచరీ... చెన్నై భారీ స్కోరు!



చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటర్ సంజూ శాంసన్ అద్భుత సెంచరీతో మెరిశాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో సంజూ విధ్వంసక సెంచరీతో కదం తొక్కాడు. కేవలం 56 బంతుల్లో 15 ఫోర్లు, 4 సిక్సర్లతో అజేయంగా 115 పరుగులు సాధించి చెన్నై భారీ స్కోరుకు బాటలు వేశాడు. అతని అద్భుత ఇన్నింగ్స్‌కు తోడు ఆయుష్ మాత్రే అర్ధశతకంతో రాణించడంతో, చెన్నై నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 212 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. కాగా, ఐపీఎల్ లో సంజూ శాంసన్ కు ఇది నాలుగో సెంచరీ. ఈ సీజన్ లో మొదటిది.

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. అయితే, అతని నిర్ణయం సరైంది కాదని చెన్నై బ్యాటర్లు నిరూపించారు. ఇన్నింగ్స్ ఆరంభంలో కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (18 బంతుల్లో 15) నెమ్మదిగా ఆడి 62 పరుగుల వద్ద తొలి వికెట్‌గా వెనుదిరిగాడు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన యువ ఆటగాడు ఆయుష్ మాత్రేతో కలిసి సంజూ శాంసన్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. వీరిద్దరూ ఢిల్లీ బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. ముఖ్యంగా శాంసన్ బౌండరీలతో విరుచుకుపడగా, మాత్రే అతనికి చక్కటి సహకారం అందించాడు.

ఈ క్రమంలో రెండో వికెట్‌కు 113 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. మాత్రే కూడా కేవలం 36 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 59 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. అతను 'రిటైర్డ్ అవుట్'గా వెనుదిరిగాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన శివమ్ దూబే (10 బంతుల్లో 20 నాటౌట్) తనదైన శైలిలో మెరుపులు మెరిపించాడు. శాంసన్‌తో కలిసి ఆఖరి 15 బంతుల్లోనే 37 పరుగులు జోడించాడు.

# సన్‌రైజర్స్ ప్రపంచ రికార్డు..

## -జయసూర్య రికార్డును సమం చేసిన అభిషేక్

ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) బ్యాటర్లు మరోసారి విధ్వంసం సృష్టించారు. పంజాబ్ కింగ్స్‌తో ముల్లన్‌పూర్ స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్‌లో ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ ఆకాశమే హద్దుగా చెలరేగారు. పవర్‌ప్లే ముగిసేసరికి వికెట్ నష్టపోకుండా 105 పరుగులు జోడించి సరికొత్త చరిత్ర సృష్టించారు. కేవలం 8 ఓవర్లలోనే జట్టు స్కోరును 120 పరుగులకు చేర్చారు.

ఈ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ ఆడిన తీరు అభిమానులను కట్టిపడేసింది. పవర్‌ప్లేలోనే ఏకంగా 7 సిక్సర్లు బాదిన అతను, ఐపీఎల్ చరిత్రలో పవర్‌ప్లేలో అత్యధిక సిక్సర్లు కొట్టిన సనత్ జయసూర్య, జోస్ బట్లర్, జానీ బెయిర్‌స్టో రికార్డును సమం చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతను మొత్తం 8 సిక్సర్లు కొట్టాడు.

ఈ ప్రదర్శనతో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓ అరుదైన ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకుంది. పురుషుల టీ20 క్రికెట్ చరిత్రలో పవర్‌ప్లేలో మూడుసార్లు 100కు పైగా పరుగులు చేసిన ఏకైక జట్టుగా నిలిచింది.

ఇంతకుముందు ఏ జట్టూ ఈ ఘనతను ఒక్కసారికి మించి సాధించలేదు. 2024లో ఢిల్లీపై 125, లక్నోపై 107 పరుగులు చేసిన ఎస్ఆర్‌హెచ్.. ఇప్పుడు మూడోసారి ఈ ఫీట్‌ను అందుకుంది.

అంతకుముందు టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. సన్‌రైజర్స్ జట్టులో లియామ్ లివింగ్‌స్టోన్ స్థానంలో సలీల్ అరోరా, జయదేవ్ ఉనద్కత్ స్థానంలో ప్రఫుల్ హింగే అరంగేట్రం చేశాడు. పంజాబ్ జట్టులో ప్రియాన్ష్ ఆర్య తుది జట్టులోకి వచ్చాడు.



## - పేదలకు నాణ్యమైన భోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ

# అన్నా క్యాంటీన్ ఆకస్మిక తనిఖీ





**నాయుడుపేట- సూర్య వాస్తవం :** పేద ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన భోజనం అందించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. శనివారం నాయుడుపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న అన్నా క్యాంటీన్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌లో అందిస్తున్న భోజన సౌకర్యాలు, పరిశుభ్రత, సేవల నాణ్యతను ఎమ్మెల్యే స్వయంగా పరిశీ లించారు. అక్కడ భోజనం చేస్తున్న కూలీలు, ప్రయాణికులు, శ్రామికులు, పేద ప్రజలతో మాట్లాడి భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఐదు రూపాయలకే అందిస్తున్న భోజనం నాణ్యతగా ఉందా లేదా అని ప్రత్యక్షంగా తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల ఆకలి తీర్చే ఉద్దేశంతో అన్నా క్యాంటీన్లను రాష్ట్రవ్యాప్తంగా పునఃప్రారంభించారని తెలిపారు. ప్రయాణికులు, కూలీలు, శ్రామికులు, విద్యార్థులు వంటి వర్గాలకు ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందించేందుకు ఈ క్యాంటీన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. ప్రతి అన్నా క్యాంటీన్‌లో ప్రతిరోజూ భోజనం నాణ్యతను పరిశీలించేందుకు నాలుగు మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పేదలకు సరైన విధంగా నాణ్యమైన భోజనం అందకపోతే సంబంధిత కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకునేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ కాలంలో అన్నా క్యాంటీన్లు మూసి వేయడంతో పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆమె విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా మళ్లీ అన్నా క్యాంటీన్లు ప్రారంభించి పేదలకు అండగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, పసల గంగాప్రసాద్, దార్ల రాజేంద్ర, అవధానం సుధీర్, పరసా రాజా, ఎస్.జే జువెలరీ పొట్లపూడి రాజేష్, నిత్య కృష్ణారెడ్డి, సులేమాన్, జనసేన నాయకులు అట్ల కృష్ణారావు, బాలు శెట్టి తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధం

- స్టాప్ మైనర్ డ్రైవింగ్‌లో భాగంగా మైనర్ల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్
- మైనర్ డ్రైవింగ్‌పై పోలీసుల ప్రత్యేక దృష్టి
- మైనర్ డ్రైవింగ్ అరికట్టడానికి మైనర్ల తల్లిదండ్రులు సహకరించాలి
- అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు





**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** అనంతపురం నగరంలో మైనర్ డ్రైవింగ్ ఘటనలను అరికట్టేందుకు పోలీసులు సమగ్ర చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో అర్బన్ డీఎస్పీ వి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మైనర్ల తల్లిదండ్రులకు ఈరోజు స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. మైనర్ డ్రైవింగ్ వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగే ప్రమాదం ఉన్నదని, అనుభవం లేకపోవడం, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లేకపోవడం వల్ల మైనర్లు తమ ప్రాణాలకు మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలిగించే అవకాశం ఉందని డీఎస్పీ వివరించారు. ఇటువంటి సంఘటనలు కుటుంబాలకు తిరుగులేని నష్టం కలిగించే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులకు చట్టపరమైన అంశాలపై కూడా స్పష్టమైన అవగాహన కల్పించారు. మైనర్ వాహనం నడిపితే, వాహన యజమాని అయిన తల్లిదండ్రులపై ఫైన్లు, కేసులు నమోదు కావడం, జరిమానాలు విధించడం, వాహన సీజ్ వంటి చర్యలు తీసుకునే అవకాశం ఉందని వివరించారు. అలాగే, ప్రమాదం జరిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలియజేశారు. గత పది రోజుల వ్యవధిలో నిర్వహించిన కౌన్సెలింగ్ కార్యక్రమంలో తొలి విడతలో 100 మంది, రెండవ విడతలో 115 మంది మైనర్లను గుర్తించి, వారి తల్లిదండ్రులతో ప్రత్యక్షంగా సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో మైనర్ల ప్రవర్తన, వారి డ్రైవింగ్ అలవాట్లు, తల్లిదండ్రుల బాధ్యతలపై చర్చించి, తగిన మార్గదర్శకాలు అందించారు. "మైనర్ డ్రైవింగ్‌ను పూర్తిగా నివారించాలంటే తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా, వారి భవిష్యత్తు కోసం బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుంది. అందుకే ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలి" అని అన్నారు. అంతేకాకుండా, తల్లిదండ్రులు తమ పిల్లలపై పర్యవేక్షణ పెంచి, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వారికి వివరించాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ కలిసి పనిచేస్తేనే మైనర్ డ్రైవింగ్ వంటి సమస్యలను పూర్తిగా అరికట్టగలమని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సి.ఐ లు వెంక టేశ్వర్లు, శ్రీకాంత్ , వెంకటేష్ నాయక్ , పలువురు ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి

## - ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**కదిరి -సూర్య వాస్తవం :** విద్యార్థిని విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. సత్యసాయి జిల్లా గోల్ షాట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆంధ్రప్రదేశ్ 4వ జూనియర్ బాలురు & బాలికల ఇంటర్ డిస్ట్రిక్ట్ గోల్ షాట్ బాల్ ఛాంపియన్‌షిప్ 2026--2027పోటీలను కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఘనంగా ప్రారంభించారు. కదిరి అనంతపురం జాతీయ రహదారి కుటాగుళ్ళ సమీపంలో ఉన్న ఇంటర్నేషనల్ స్కూల్లో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ప్రతిష్టాత్మక క్రీడా పోటీలు 11వ,12వ తేదీలలో బ్లూ మూన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ లో జరుగుతున్నాయి. రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ...."విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో చురుకుగా పాల్గొనాలి. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేస్తాయి. ఇలాంటి రాష్ట్రస్థాయి పోటీలు భవిష్యత్తులో మంచి క్రీడాకారులను తీర్చిదిద్దడానికి దోహదపడతాయి" అని తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కూడా దోహదపడతాయని సూచించారు విద్యార్థిని విద్యార్థులు చిన్న వయసు నుంచి ఓవైపు విద్యను అభ్యసిస్తూ మరోవైపు క్రీడల్లో పట్టు సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బ్లూ మూన్ విద్యాసంస్థల చైర్మన్ మంచి శివశంకర్ మాట్లాడుతూ..."క్రీడలు విద్యార్థుల జీవితంలో ఎంతో ముఖ్యమైనవని ఇవి శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించి, సమతుల్యమైన వ్యక్తిత్వాన్ని రూపొందిస్తాయన్నారు . ప్రతి విద్యార్థి తప్పనిసరిగా క్రీడల్లో పాల్గొనాలని అన్నారు. సీఐ నారాయణరెడ్డి మాట్లాడుతూ, "యువత క్రీడల వైపు ఆకర్షితులవ్వడం చాలా అవసరమని అన్నారు. క్రీడలు చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచి, మంచి క్రమశిక్షణతో ముందుకు నడిపిస్తాయన్నారు. ఇటువంటి పోటీలు సమాజంలో సానుకూల మార్పుకు దారితీస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోల్ షాట్ బాల్ వ్యవస్థాపకులు రాజేంద్ర ప్రసాద్,సత్యసాయి జిల్లా గోల్ షాట్ బాల్ ప్రతినిధులు ప్రసన్న, రామాంజుల రెడ్డి, హరీష్ స్కూల్ కరస్పాండెంట్ కిరణ్,ఆంధ్రప్రదేశ్ సెక్రటరీ దేవి ప్రియా,అలాగే బ్లూ మూన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అధ్యాపక బృందం సురేందర్ రెడ్డి, మాధవరెడ్డి, మున్వర్ అలీ, కరాటే మాస్టర్ షేక్షావలికార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ పోటీలు క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసి, రాష్ట్ర స్థాయిలో మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు.

## ఏపీయస్ సీహేఈ స్వయం ప్రతిపత్తికి చరమగీతం పాడితే చూస్తూ ఊరుకోం : ఏఐఎస్ఎఫ్

- శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిపాలన భవనం ముందు జీ.ఓ నం:3 పత్రాలను కాల్చి నిరసన తెలిపిన ఏఐఎస్ఎఫ్ నాయకులు
- ఉన్నత విద్యారంగంలో ప్రకంపనలపై ముఖ్యమంత్రి స్పందించాలి
- ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు రవి యాదవ్, వెంకటేష్





**తిరుపతి- సూర్య వాస్తవం :** ఉన్నత విద్యా మండలి ఏపీయస్ సీహేఈ ) స్వయం ప్రతిపత్తికి చరమగీతం పాడితే రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని, ఉన్నత విద్యారంగంలో చోటు చేసుకుంటున్నా అవగాహన రాహిత్య నిర్ణయాలపై ముఖ్యమంత్రి స్పందించాలనీ ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శి రవి,యాదవ్,వెంకటేష్ కోరారు. ఉన్నత విద్యా మండలి ఏపీయస్ సీహేఈ) స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే ప్రభుత్వ నిర్ణయాలను తీవ్రంగా ఖండించారు., ఎలాంటి చర్చ లేకుండా చీకటి జీవోలను తీసుకురావడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఉన్నత విద్యను నిర్వీర్యం చేసే ప్రయత్నాలను ఏ మాత్రం సహించబోమని స్పష్టం చేశారు.

**సీహేఈకి అధికారం ఇవ్వడం వల్ల పారదర్శకత కోల్పోతుంది"**

ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం ప్రైవేట్ డిగ్రీ, బి.ఎడ్, బి.పి.ఎడ్, పీజీ కాలేజీలు/కోర్సులకు అనుమతులు మంజూరు చేసే అధికారం ఉన్నత విద్యా కమిషనర్‌కి ఇవ్వడం పూర్తిగా అన్యాయమని వారు అన్నారు. , అన్ని అనుమతులను ఒకే చోట ఇవ్వడం వల్ల పారదర్శకత తగ్గిపోతుందని, విద్యావేత్తల పాత్ర కనుమరుగవుతుందని పేర్కొన్నారు. ఐఏఎస్ స్థాయి పర్యవేక్షణ తగ్గి ప్రైవేట్ విద్యారంగం వ్యాపారంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజుల విషయంలో విద్యార్థులకు జరిగే అన్యాయాన్ని వినే వ్యవస్థ లేకుండా చేయాలని ప్రభుత్వంలోని కొంతమంది అధికారులు కుట్ర పన్నుతున్నారని, వారి కుట్రలను ఎండగడతామని హెచ్చరించారు.

**"పరీక్షలు--ప్రవేశాలు విడదీయడం చట్ట విరుద్ధం"**

ఈఏపీసీఈటి, ఐసీఈటి, ఓఏయడీసీమ్, పీజీసెట్, ఈడీసెట్, లాసెట్‌వంటి పరీక్షలను ఏపీయస్ సీహేఈ నిర్వహిస్తూ, యూజీ, పీజీ అడ్మిషన్ల కౌన్సెలింగ్ బాధ్యతను జెఎన్‌టియుకి ఇవ్వడం పూర్తిగా తప్పు నిర్ణయమని పరీక్షలు మరియు ప్రవేశాలు పరస్పరం అనుసంధానమైన ప్రక్రియలు కావడంతో రెండూ ఒకే సంస్థ పరిధిలో ఉండాలని డిమాండ్ చేశారు. కౌన్సెలింగ్, సీట్ల కేటాయింపు, ఫీజుల వసూళ్లు జెఎన్‌టియు ఆధ్వర్యంలో జరగడం వల్ల విద్యార్థులకు ఎదురయ్యే సాంకేతిక సమస్యలకు పరిష్కారం ఉండదని చెప్పారు. ఏపీయస్ సీహేఈ ని కేవలం పరీక్షలకే పరిమితం చేయడం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు.

**ఏపీయస్ సీహేఈ అధికారాల క్షీణత -- విద్యా వ్యవస్థకు ముప్పు"**

ఏపీయస్ సీహేఈ చట్టంలో లేని అంశాలపై విశ్వవిద్యాలయాలు ప్రభుత్వానికి పంపే ఫైళ్లను జెఎన్‌టియు ద్వారా పంపాలన్న నిర్ణయం మండలి స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తుందని నాయకులు అన్నారు. అలాగే ప్రభుత్వం నుంచి విశ్వవిద్యాలయాలకు వచ్చే ఫైళ్లు కూడా జెఎన్‌టియు ద్వారానే వెళ్లాలన్న నిబంధనతో ఉన్నత విద్యా వ్యవస్థ పూర్తిగా ప్రజాపాలనకు దూరమయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. దశాబ్దాలుగా స్కూల్ ఎడ్యుకేషన్, ఇంటర్మీడియట్ బోర్డ్, సీసీఈ, ఏపీయస్ సీహేఈ వంటి సంస్థలు పారదర్శకంగా సేవలందిస్తున్నాయని, వాటిని నిర్వీర్యం చేయడం సరైంది కాదన్నారు. కేవలం 300 కాలేజీలను పర్యవేక్షిస్తున్న సీసీఈ పరిధిలోకి 1200 కాలేజీలున్న ఏపీయస్ సీహేఈ వ్యవస్థను చేర్చడం అన్యాయమని, అవసరమైతే సీసీఈ ఏపీయస్ సీహేఈలో విలీనం చేయాలని అభిప్రాయపడ్డారు. దాదాపు 40 సంవత్సరాలుగా పారదర్శకంగా పని చేస్తున్న ఏపీయస్ సీహేఈను బలహీనపరిచే ఈ జీవోలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్, రాష్ట్ర సమితి సభ్యులు చిన్న, నాయకులు ఓం రాజ్, చరణ్, మోహన్, సురేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీల్లో ప్రవేశాలకు మరోసారి గడువు పెంపు

### - జిసిడిఓ అనిత



**శ్రీ సత్య సాయి బ్యూరో- సూర్య వాస్తవం :** శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని 30 కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో (కేజీబీవీ ) 2026--27 విద్యా సంవత్సరానికి గాను 6వ, 11వ తరగతుల్లో ప్రవేశాల కోసం, అలాగే 7, 8, 9, 10,12వ తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుండి ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ గడువును ఈ నెల 20వ తేదీ వరకు పొడిగించినట్లు సమగ్ర శిక్ష బాలికా విద్యాభివృద్ధి అధికారిణి జి. అనిత తెలిపారు. ఏప్రిల్ 10వ తేదీతో దరఖాస్తుల స్వీకరణ ముగియగా, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు గడువును మరోసారి పొడిగించినట్లు తెలిపారు. ఇంకా దరఖాస్తు చేయని అర్హత కలిగిన బాలికలుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 30 కేజీబీవీల్లో అన్ని తరగతులకు సంబంధించి అందిస్తున్న నాణ్యమైన విద్య మరియు సౌకర్యాల కారణంగా దరఖాస్తులు అధిక సంఖ్యలో అందుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్ (బడి మానేసిన వారు), పేద, ఎస్‌సి, ఎస్‌టి బిసి, మైనారిటీ, బి.పి.ఎల్ వర్గాలకు చెందిన బాలికలు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులనే ప్రవేశాలకు పరిగణనలోకి తీసుకుంటారని తెలిపారు. దరఖాస్తులు https://apkgbv.apcfss.in/ వెబ్‌సైట్ ద్వారా సమర్పించవచ్చు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందజేయబడుతుంది. అదేవిధంగా సంబంధిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో కూడా ఫలితాలు అందు బాటులో ఉంటాయి. ఏవైనా సమస్యలు లేదా సందేహాల కోసం 7993329115, 7075039990 నంబర్లను కార్యాలయ పని వేళల్లో సంప్రదించవచ్చని ఆమె పేర్కొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS
ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )

### మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేద్దాం

# ఆయన అడుగుజాడల్లో మనమందరం పయనిద్దాం

**పులివెందుల పురపాలక మాజీ మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి**

**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణ పరిధిలోని పాత ఎమ్మెల్యే ఆఫీస్ కార్యాలయంలో శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, వైసిపి నాయకుల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మ జ్యోతి రావు పూలే కుల వివక్షతపై ఎన్నో పోరాటాలు చేసి బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసి ప్రతి మహిళకు ఉన్నతమైన చదువులు చదవాలనే లక్ష్యంతో ఆ మహోన్నత వ్యక్తి అనేక పోరాటాలు చేయడం జరిగిందని చెప్పారు. ఆయన పోరాటాల ఫలితంగానే బడుగు బలహీన వర్గాలకు వారి వారి హక్కులు రావడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఈ దేశంలో కుల వివక్షతను రూపుమాపడం జరిగిందని, మహిళలకు విద్యాపరంగా అనేక అవకాశాలు కూడా రావడం జరిగిందని అన్నారు. ఆనాడు దివంగత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి



మహాత్మ జ్యోతిరావు పూలే ను ఆదర్శంగా తీసుకొని ఆయన ఐదేళ్ల పరిపాలన చేయడం జరిగిందని, బీసీలకు పెద్దపీట వేస్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా, గత ప్రభుత్వాలలో బీసీలకు కులవృత్తుల కే పరిమితం చేయడం జరిగిందని, దివంగత మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వచ్చిన తర్వాత ప్రతి బీసీ వర్గాల్లో కూడా ఉన్నత చదువులు చదువుకోవాలనే ఆలోచనతో అనేక అవకాశాలు కల్పించడం జరిగిందని చెప్పారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలు వెనుకబడిన తరగతుల కులాల వారు కాదని బి.సి.లు అంటే బ్యాక్ బోన్ క్లాస్ అని చెప్పి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.లి ఈ కార్యక్రమంలో అంబకపల్లి నారాయణస్వామి, మాజీ కో ఆప్షన్ చంద్రమౌళి, ఈశ్వరయ్య, సోపాల వీర, చంద్రమౌళి, కనక, ఆది, శ్రీరాములు, సంపత్, రవి, రాజశేఖర్ ఇతర వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో

## ఆంజనేయస్వామికి విశేష పూజలు



**సింహాద్రిపురం - సూర్య వాస్తవం:** సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం ,మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

### గుత్తిలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమం విజయవంతం - 100 మందికి టీకాలు






**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తిలో లయన్స్ క్లబ్ ఆఫ్ గుత్తి, గుత్తి ఫోర్ట్ మరియు గౌతమపురి క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మా తృశ్రీ మల్టీ స్పెషలిస్ట్ హాస్పిటల్‌లో హెచ్‌పీవీ సర్వికల్ క్యాన్సర్ వ్యాక్సిన్ కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొ త్తం 100 మందికి టీకాలు వేశారు. 9 నుంచి 14 సంవత్సరాల బాలికలకు 2 డోసులు,15 నుంచి 25 సంవత్స రాల వారికి 3 డోసులు ఇవ్వనున్న ట్లు వైద్యులు తెలిపారు.సిరం కంపె నీ,లయన్స్ క్లబ్ సభ్యులు మరియు హాస్పిటల్ యాజమాన్యం సహకా రంతో కార్యక్రమం సాగింది.ఈ కార్య క్రమంలో డిస్ట్రిక్ట్ 316జె గవర్నర్ పీ ఎంజేఫ్ లయన్ ఇల్లూరి గోపాలకృ ష్ణ,పీఎంజేఫ్ లయన్ డా.ఎం.విరూ పాక్ష రెడ్డి(విడిజి1),లయన్ ఆర్.వి. రావు(విడిజి2),లయన్ ఖాజా హు స్సేన్(గుంతకల్ క్లబ్ ప్రెసిడెంట్) ము న్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా, డాక్టర్ ఎల్లప్ప,గైనకాలజిస్ట్ లక్ష్మీ ప్రస న్న మరియు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

### మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

## ఘనంగాబి.టి.ఏ ఆధ్వర్యంలో నాయుడుపేటలో నివాళులు

**సమానత్వ సమాజం కోసం పూలే దంపతుల కృషి అపారమని నాయకుల ప్రశంస**


**నాయుడుపేట - సూర్య వాస్తవం:** మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా నాయుడుపేటలోని అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో బి.టి.ఏ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి.టి.ఏ నాయకులు జ్యోతిరావు పూలే మరియు సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఎంఈఓ--2 బాణాల మునిరత్నం మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే కుల వివక్ష, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి సమాజంలో సమానత్వం నెలకొల్పేందుకు విశేష కృషి చేశారని తెలిపారు. సత్యశోధక్ సమాజ్ సంస్థను స్థాపించి సమాన హక్కుల కోసం పోరాడిన పూలే దంపతులు మహిళా విద్యాభివృద్ధికి పునాది వేశారని కొనియాడారు. మహిళల కోసం ప్రత్యేక పాఠశాలలను ప్రారంభించి విద్యా విస్తరణకు గొప్ప సేవలు అందించారని చెప్పారు. నేటి యువతరం మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి తమ వంతు సేవ




చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా బి.టి.ఏ గౌరవాధ్యక్షుడు గుంపెర్ల సుబ్రహ్మణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి టి. నాగరాజు, రాష్ట్ర అదనపు కార్యదర్శి పి. రామకృష్ణ, నాయుడుపేట బి.టి.ఏ ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం, తల్లంపాడు జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జె. వెంకటరావు, పి. చంద్రయ్య, బొడ్డు బాబు, లక్ష్మీపతి, కొల్లు కృష్ణయ్య, జీవన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తడ, సూళ్లూరుపేట, దొరవారి సత్రం, చిట్టమూరు, పెళ్లకూరు, ఓజిలి మండలాలకు చెందిన బి.టి.ఏ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మరియు సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులకు ఘనంగా నివాళులు అర్పించారు.

### విజయవంతంగా ముగిసిన

## 41 శనివారాల అన్నదానం



**శింగనమ - సూర్య వాస్తవం:** శింగనమల మండలం జాతీయ రహదారి, అమరావతి రోడ్డుశింగనమల క్రాస్ లో శ్రీ ఋష్య శృంగమహాముని,శ్రీగంపమల్లయ్య స్వామి మరియు శ్రీ రంగరాయలు వారి జ్ఞాపకార్థంగా 41 వ శనివారం అన్నదానం కార్యక్రమం రామ్ చరణ్ యాదవ్ నిర్వహించడం జరిగినది. 41 వారాలు అన్నదాన కార్యక్రమానికి సహకరించిన భక్తులందరికీ ఆ స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఈరోజున శ్రీ ఋష్య శృంగ మహాముని, శ్రీ గంప మల్లయ్య స్వామి జ్ఞాపకార్థం స్వామి వారికి పూజాకార్యక్రమాలు నిర్వహించినారు. అనంతరం రామ్ చరణ్ యాదవ్ మాట్లాడుతూ శనివారం రోజున అన్నదానానికి శింగనమల గ్రామానికి చెందిన ఋషింగప్ప గారి చిన్న మునెప్ప కొడుకు మునెప్ప 40 కేజీ ల బియ్యం,అలాగే గురుగుంట్ల గ్రామానికి చెందిన సొసైటీ బ్యాంకు నారాయణస్వామి నిత్యావసర సరుకులకు 1000 రూపాయలు ఇచ్చారు. ఈ 41 వారాలు అన్నదాన కార్యక్రమానికి స్వామివారి భక్తుడు గోవిందరాయుని పేట గ్రామానికి చెందిన ఏకుల ఆది నరసింహులు టమోటాబాక్సు, కూరగాయలు అందిస్తున్నారు. అలాగే అనంతపురం కాయగూరల బాబయ్య పచ్చిమిరపకాయలు అందిస్తున్నారు. నడిమి దొడ్డి గ్రామానికి చెందిన శంకర్ గౌడ్ గత వారంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులకు స్వామి వారి చిత్రపటాన్ని అందించి సత్కరించడం జరిగింది శింగనమల గ్రామానికి చెందిన మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు బెస్త వెంకటనారాయణ 5 వారాల నుండి అన్నదానానికి చల్లని నీళ్లు ఏర్పాటు చేసారు. అలాగే 41 వారాల అన్నదాన కార్యక్రమానికి సహకరించిన భక్తులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదములు అని రాంచరణ్ యాదవ్ తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్దమట్లగొంది సురేంద్ర యాదవ్, ఆటో సుధాకర్, శివపురం వడ్డే ఆదెన్న,దాసరి రామాంజనేయులు మరియు అనంతపురం జిల్లా లోని ప్రజలు, శింగనమల మండలం మరియు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. భక్తులందరికీ ఆ శ్రీ ఋష్య శృంగ మహాముని,శ్రీ గంపమల్లయ్య స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము అని తెలిపారు

### మహాత్మజ్యోతిరావు పూలే విగ్రహానికి

## నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గం నందు మైదుకూరు రోడ్డు ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప సంస్కర్త పూలే అన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని నమ్మి, 1848లోనే బాలికల కోసం,వెనుకబడిన వర్గాల కోసం పాఠశాలలను ప్రారంభించిన విద్యా విప్లవకారుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. అస్పృశ్యత, కుల వివక్ష వంటి సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం, సావిత్రిబాయి పూలే తో కలిసి విద్యావికాసానికి చేసిన కృషి అజరామరం. సామాజిక సమానత్వమే లక్ష్యంగా ఆయన స్థాపించిన 'సత్యశోధక సమాజ్' ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మన ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. మహాత్మ



పూలే ఆశయాలను గౌరవిస్తూ, ఆయన చూపిన బాటలో నడుస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి మనమందరం పునరంకితం అవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహమ్మద్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, టిడిపి కడప పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వై.యస్ జబీవుల్లా, పార్లమెంట్ అధికార ప్రతినిధి ఘంటసాల వెంకటేశ్వర్లు, పార్లమెంట్ కార్యదర్శి తలారి పుల్లయ్య, పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, వద్ది బాలుడు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామి రెడ్డి, బచ్చల ప్రతాప్, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు నరేంద్ర, జనసేన సుంకర మురళీ, జనసేన మాజీ కౌన్సిలర్ గౌస్, జనసేన జిలాన్ బాషా, మాజీ కౌన్సిలర్లు, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక విప్లవయోధుడుమహాత్మ జ్యోతిబా పూలే

**బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.చింతా చంద్రమోహన్**

**అనంతపురం- సూర్య వాస్తవం:** సామాజిక విప్లవ యోధుడు మహాత్మా జ్యోతిబా పూలే అని బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.చింతా చంద్రమోహన్ కొని యాడారు. అనంతపురంలోని జిల్లా పరిషత్ ఆవరణలో గల మహాత్మ జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ.. మహాత్మ పూలే దంపతులు సమాజంలో సమానత్వం, విద్యాభివృద్ధి, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకుడు ఐసీడీఎస్ వెంకట్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రధర్ యాదవ్, అడ్వకేట్ మూర్తి, సీనియర్ నాయకులు బాలగొశీడ మహేష్, రాష్ట్ర వడ్డెర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దేవళ్ల మురళి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రేమోన్మాదిని కఠినంగా శిక్షించాలి

### - ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన

### అన్నమయ్య డిసిసి అధికార ప్రతినిధి మన్సూర్ ఆలీఖాన్




**రాయచోటి–సూర్య వాస్తవం :** కడప జిల్లా కాజీపేట విద్యార్థిని బలిగొన్న ప్రేమోన్మాది ఘాతుకం పై అన్నమయ్య డిసిసి అధికార ప్రతినిధి మన్సూర్ అలీ ఖాన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్తు ఉన్న యువతి గురికావడం మనసులో కలిసి వేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... పట్టపగలే ఇంట్లో ఒంటరిగా ఉన్న ఓ ఇంటర్ విద్యార్థినిపై దుర్మార్గుడు అతికిరాతకంగా దాడి చేసి, గొంతు కోసి, హత్య చేసిన ఘటన తీవ్ర కలకలం రేపగా, రాష్ట్రవ్యాప్తంగా మహిళల భద్రతపై తీవ్ర ఆందోళనలకు దారి తీసిందని ఆయన అన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ ఘటనపై స్పందించి, నిందితుడు వెంకటేష్‌ను కఠినంగా శిక్షించాలి. ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో మహిళా రక్షణ కోసం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన కూటమి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# ప్రేమోన్మాది దాడిలో కానిస్టేబుల్ కు గాయాలు




**కడప –సూర్య వాస్తవం :** కడప జిల్లా ఖాజీపేట మండలం రంగాపురం చెందిన కీర్తన హత్య కేసు నిందితుడు వెంకటేష్ చేతిలో పోలీసులు గాయపడ్డారు. పోలీసులను కడప జిల్లా ఎస్పీ నచికిత్ విశ్వనాథ్ మైదుకూరు డిఎస్పీ రాజేంద్ర ప్రసాద్ పరామర్శించారు. డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఎస్పి కోరారు.

ఈ సందర్భంగా కడప ఎస్పీ నచికిత్ విశ్వనాథ్ విలేకరులతో మాట్లాడుతూ ఖాజీపేట పోలీస్ స్టేషన్ పి సీలు శివయ్య నరసింహులు గాయపడ్డారని తెలిపారు. కీర్తన అనే అమ్మాయిని నిందితుడు వెంకటేష్ ఘోరంగా హత్య చేశారు. ప్రేమ వ్యవహారమే ఈ హత్యకు కారణమని వెళ్ళడించారు. కీర్తన అనే అమ్మాయి ఇంట్లో ఎవరూ లేని సమయంలో యువకుడు హత్యకు పాల్పడ్డాడని తెలిపారు. చికిత్స కోసం హాస్పిటల్ కి వెళుతూ మార్గమధ్యంలో మరణించిందని, నిందితున్ని సురక్షిత ప్రాంతానికి తరలిస్తుండగా పారిపోయాడని,అప్రమత్తమైన ఖాజీపేట పోలీసులు నిందితుడు కోసం గాలించారని, నిందితుడు పోలీసులపై కత్తితో తిరగబడ్డాడని,మా పోలీసులకు ఈ ఘటనలో గాయాలయ్యాయని, నిందితునికి పోలీసులు హెచ్చరిక జారీ చేశారనీ నిందితుడు సహకరించకపోతే ఖాజీపేట పోలీసులు రెండు రౌండ్లు కాల్పులు జరిపారని, ఒక రౌండ్ గాలిలోకి మరో రౌండ్ లో నిందితుడి కాలిపై ఫైర్ చేశారని వివరించారు. నిందితుడికి కాళ్ళకి గాయమై చికిత్స కోసం రిమ్స్ కు తరలించడం జరిగిందని తెలిపారు. కడప జిల్లాలో మహిళలపై ఎటువంటి నేరాలకు పాల్పడిన గట్టి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసుల మీద తిరగబడితే ధైర్యంగా ఎదుర్కొంటాం చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మహిళల రక్షణ రౌడీషీటర్లపై గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. క్రిమినల్ లను ఎవరిని కూడా కడప పోలీసులు ఉపేక్షించరని స్పష్టం చేశారు. మృతురాలి తల్లిదండ్రులతో మాట్లాడడం జరిగిందని, నిందితునికి శిక్షపడేందుకు చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం నుండి పోలీసుల నుండి ఉన్నతాధికారుల నుండి కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. క్రిమినల్ చర్యలకు పాల్పడితే కడప పోలీసులు కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# మహాకుంభాభిషేక కార్యక్రమానిర్వానకు టెండర్ల ఆహ్వానం

### - ఆలయ ఈవో గురు ప్రసాద్



**చక్రాయిపేట – సూర్య వాస్తవం :** పవిత్రమైన గండి పుణ్యక్షేత్రంలోని వీరాంజనేయ స్వామి ఆలయంలో మే 8వ తేదీన జరిగే మహా కుంభాభిషేక నిర్వహణకు టెండర్లు నిర్వహిస్తున్నామని ఆలయ ఈవో పట్టెం గురు ప్రసాద్ తెలిపారు. ఈ తండరు ఈనెల 13 వ తారీఖున సోమవారం నిర్వహించబడునని తెలియజేశారు. మహా కుంభాభిషేక సందర్భంగా షామియానాలు, పందిరిలు,భారీ కేడ్ల ఏర్పాట్లు, లైటింగ్ డెకరేషన్లు, స్వాగతా ఆర్చులు,తదితర పనులకు టెండర్లను నిర్వహిస్తున్నామని తెలియజేశారు . ఆసక్తి గలవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

### - ఎస్సై తిరుపాల్ నాయక్



**వేంపల్లె – సూర్య వాస్తవం:** వాహనదారులు ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని ఎస్సై తిరుపాల్ నాయక్ తెలిపారు. శనివారం గండి రోడ్డు లోని రవి రెడ్డి పెట్రోల్ బంక్ ప్రాంతంలో వాహనాలు తనిఖీ నిర్వహించారు. లైసెన్సులు లేని వారికి జరిమానా విధించారు. అనంతరం ఎస్ఐ తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. వాహనాలు రికార్డులు తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం,మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని,అలాగే సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. వీటి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటి నుండి బయటికి వచ్చే సందర్భంలో వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహన పత్రాలు తమ లైసెన్సులు కలిగి ఉండాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సాయిబాబా, సుదర్శన్, డ్రైవర్ వెంకటేష్ పాల్గొన్నారు.

# రాజధాని ప్రాంతాన్ని ఫ్రీ జోన్‌గా ప్రకటించాలి

### - డాక్టర్ నర్రెరెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె–సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ఫ్రీ జోన్ గా ప్రకటించాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. తులసి రెడ్డి శనివారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు, పదోన్నతులు, బదిలీలు, విద్యాసంస్థల్లో ప్రవేశాల వంటి విషయాలలో స్థానిక, స్థానికేతరకు సంబంధించి రాష్ట్రాన్ని 26 జిల్లాలుగా, 6 జోన్లుగా,రెండు మల్టీ జోన్లుగా ప్రభుత్వం ప్రకటించడం జరిగిందన్నారు. ఇందులో స్థానికులకు 95%,స్థానికేతరులకు ఐదు శాతంగా ప్రకటించడం జరిగింది. శ్రీకాకుళం, విజయనగరం,పార్వతీపురం మన్యం, విశాఖపట్నం,అనకాపల్లి జిల్లాలను జోన్ 1 కింద, అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి,కాకినాడ,అంబేద్కర్ కోనసీమ జిల్లాలను జోన్ 2 కింద, పశ్చిమగోదావరి,ఏలూరు, ఎన్టీఆర్ కృష్ణ జిల్లాలను జోన్ 3 కింద, గుంటూరు, పల్నాడు,బాపట్ల, ప్రకాశం,నెల్లూరు జిల్లాలను జోన్ 4 కింద, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య,వైఎస్ఆర్ కడప జిల్లాలను జోన్ 5 కింద, కర్నూలు,నంద్యాల, అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాలను జోన్ 6 కింద చేర్చడం జరిగింది. ఒకటి, రెండు,మూడు జోన్లను మల్టీ జోన్ వన్ కింద, జోన్ 4, 5, 6 లను మల్టీ జోన్ రెండు కింద చేర్చడం జరిగింది. రాష్ట్ర సచివాలయం రాజభవన్, హైకోర్టు,శాసనసభ, శాసనమండలి, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్లు ఇవన్నీ మల్టీ జోన్ రెండు కింద ఉన్న, జోన్ నాలుగులో, గుంటూరు జిల్లాలో ఉన్నాయి,వీటిలో విద్యా,ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.ఇవి రాష్ట్ర ప్రజలందరికీ సంబంధించిన కార్యాలయాలు. కాబట్టి రాష్ట్రంలోని అందరికీ వీటిలో సమాన అవకాశాలు ఉండాలి. సమాన అవకాశాలు ఉండాలి అంటే రాజధాని ప్రాంతంలోని రాష్ట్ర సచివాలయం,రాజ్ భవన్, హైకోర్టు,అసెంబ్లీ,శాసనమండలి, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్లను ఫ్రీ జోన్ గా ప్రకటించాలి.ఫ్రీ జోన్ గా ప్రకటించకపోతే రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల వారికి వీటిలోకేవలం ఐదు శాతం మాత్రమే అవకాశాలుంటాయి. స్థానికులకు 95% అవకాశాలుంటాయి. రాజధాని ప్రాంతం అందరిదీ అన్న భావన రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల వారిలో ఉండకుండా పోయే ప్రమాదం ఉంటుంది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కూడా రాష్ట్ర సచివాలయం,అసెంబ్లీ శాసనమండలి హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ లను ఫ్రీ జోన్ గా ప్రకటించడం జరిగింది . అదేవిధంగా నవ్యాంధ్రప్రదేశ్ లో రాజధాని ప్రాంతంలో ఉన్న రాష్ట్ర సచివాలయాన్ని, రాజభవన్ హైకోర్టును,శాసనసభను,శాసనమండలిని, హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్లను ఫ్రీ జోనుగా ప్రకటించాలని తులసిరెడ్డి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

# ఏపీసీసీ పదవికి షర్మిల రాజీనామా చేయాలి

### - జడ్పీటిసి తాటిగుట్ల శివప్రసాద్ రెడ్డి



**చక్రాయపేట – సూర్య వాస్తవం :** ఏపీసీసీ పదవికి షర్మిల రాజీనామా చేసి తెలంగాణ కు వెళ్లి పోవాలని చక్రాయపేట జడ్పీటిసి తాటిగొట్ల శివప్రసాద్ రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని విమర్శించడానికేనా నీకు ఏపిసిసి పదవి ఇచ్చింది అని మండిపడ్డారు. పదేపదే జగన్ మోహన్ రెడ్డి ని, అవినాష్ రెడ్డి ని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల విమర్శించడం తగదన్నారు. అధికారంలో ఉన్న పార్టీ పైన, ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీల పైన పోరాటం చేయాలి కానీ నీవు కేవలం నీ స్వార్థం కోసం, ఆస్తి కోసం వైయస్ జగన్మోహన్ రెడ్డి పైన విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. నీలాంటి వారంతా ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా, అక్రమ కేసులు పెట్టినా అన్నిటిని తట్టుకొని జిల్లా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి అవినాష్ రెడ్డి అని అన్నారు. అవినాష్ రెడ్డి అంటే జిల్లా ప్రజలకు, రైతులకు ఒక ధైర్యం, ఒక భరోసా అని అన్నారు. నువ్వు జిల్లా అంత తిరిగి ఆయన పై బురద చల్లే ప్రయత్నం చేసిన, ఆయన ప్రతిష్ట దిగజార్చాలనే ప్రయత్నం చేసినా, ప్రజలు అవినాష్ రెడ్డి ని ఎంపీ గా పట్టం కట్టారని అన్నారు. జగన్ మావిగన్ ఆలోచనను అయిదున్నర కోట్ల మంది ప్రజలు హర్షిస్తుంటే షర్మిలమ్మ జోక్ అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్ చెల్లివి, వైయస్సార్ కూతురువి కాబట్టే నీకు ప్రజలు గౌరవం ఇస్తున్నారని, ఇకమీదట జగన్ మోహన్ రెడ్డి మీద అవినాష్ రెడ్డి మీద అనవసర ఆరోపణలు చేస్తే ప్రజలు సహించే పరిస్థితిలో లేరన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎంతో మంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారని, నీవు తెలంగాణ నుంచి వచ్చి ఆంధ్రప్రదేశ్ లో పీసీసీ పదవి పొందడంపై కొంతమంది ఆంధ్రప్రదేశ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. నీవు తక్షణమే ఏపిసిసి పదవికి రాజీనామా చేసి తెలంగాణ కు వెళ్లి పోవాలని అన్నారు. లేకుంటే ఇటు ఏపీ లోను , అటు తెలంగాణ లోను కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతుందని తాటిగొట్ల శివప్రసాద్ రెడ్డి హెచ్చరించారు.

# నాయుడుపేటలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

### - సబ్‌స్టేషన్ మరమ్మత్తులు, సప్తగిరి ఫీడర్ పనులు

### - పలు ప్రాంతాల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిలిపివేత



**నాయుడుపేట–సూర్య వాస్తవం** :నాయుడుపేట పట్టణంలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉండనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. నాయుడుపేట టౌన్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తు పనులు చేపట్టనున్న నేపథ్యంలో కొంతసేపు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు. విద్యుత్ శాఖ ఏఈ ఈఎన్. శివశంకర్ విలేకరులతో మాట్లాడుతూ, నాయుడుపేట టౌన్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తు పనులు నిర్వహించేందుకు ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. అలాగే నాయుడుపేట టౌన్ సబ్‌స్టేషన్ నుంచి వెళ్లే 11 కేవీ సప్తగిరి ఫీడర్ పరిధిలో కరెంట్ స్తంభాలు, కండక్టర్ వైర్లు దెబ్బతిన్న కారణంగా కొత్త కండక్టర్ వైర్ మార్చేందుకు అత్యవసర మరమ్మత్తులు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ పనుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగు తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నాయుడుపేట పట్టణంలోని బీఎంఆర్ నగర్, బాలాజీ గ్రీన్ సిటీ, భూపయ్య కాలనీ, కోళ్ల ఫారం, ఆవని హోమ్స్, కాళహస్తి బైపాస్ రోడ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. కాబట్టి పట్టణ ప్రజలు, విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవడంతో పాటు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని అధికారులు కోరారు.

# పూజ స్కూల్ యాజమాన్యం మోసం మరోసారి బట్ట బయలు చేసిన రాచమల్లు



**ప్రొద్దుటూరు –సూర్య వాస్తవం:** పెద్దశెట్టిపల్లె గ్రామానికి చెందిన దస్తగిరి రోడ్డు ప్రమాదంలో మృతిచెందారని తమ కుటుంబాన్ని ఆదుకోవాలని దస్తగిరి భార్య గ్రామ వాలంటీర్‌గా పనిచేసిన మెహరాజ్ గతంలో రాచమల్లు ని ఆశ్రయించడం జరిగింది. స్పందించిన ఆయన వివిధ రూపాన రూ.10 లక్షల అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవడం జరిగింది. ఆ డబ్బులో కొంత డబ్బు సుమారు 5 లక్షలతో స్థానిక పూజ ఇంటర్నేషనల్ స్కూల్‌లో బాధితురాలు తమ ముగ్గురు పిల్లలను చదివించడం జరిగింది, కానీ సదరు పూజ స్కూల్ యాజమాన్యం కొన్ని కారణాలతో 2 సంవత్సరాల క్రితం స్కూల్‌లో చదివే పసి పిల్లలను నిర్దాక్షిణ్ణంగా గెంటి వేయడమే కాకుండా, తల్లితండ్రులు ముందుగానే ఫీజు రూపంలో డిపాసిట్ చేసిన దాదాపు 5 లక్షల రూపాయలను ఎగొట్టడమే గాక, 2 సంవత్సరాలుగా వారిని డబ్బు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టి, బాధితులపై చాలా దురుసుగా వ్యవహరించిన స్కూల్ యాజమాన్యం తీరు పై మొన్నటి రోజు ప్రశ్నించిన మాజీ కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మిదేవి మరియు పలువురు వై.యస్.ఆర్.సి.పి మహిళలను యాజమాన్యం దూశించి తిరిగి డబ్బు కట్టమన్నందుకు, మాజీ కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మి దేవి పై అక్రమ కేసు నమోదు చేసిన వ్యవహారం పై శనివారం ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసిన వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి. ఈ సందర్భంగా రాచమల్లు మీడియా తో మాట్లాడుతూ బాధితురాలికి స్కూల్ యాజమాన్యం డబ్బు చెల్లించే వరకు శాంతియుతంగా పోరాడుతామని, అందుకు పోలీసులు సహకరించాలని అన్నారు.

# వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదు

**లక్కిరెడ్డిపల్లి –సూర్య వాస్తవం :** లక్కిరెడ్డిపల్లి మండలం దప్పేపల్లి పంచాయతీలోని మేడిమాకుల గుంత గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికను కోనంపేటకు చెందిన సాయికుమార్ అనే వ్యక్తి అగత్యానికి పాల్పడి నందుకు శనివారం ఫోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై గోల్కొండ శోభ తెలిపారు. ఈ సందర్భంగా మైనర్ బాలిక పదవ తరగతి చదువుతున్నదని కోనంపేట చెందిన సాయికుమార్ మాయమాటలు చెప్పి తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడినట్లు తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

# పసుపులేటి సాయికుమార్‌పై పీడీ యాక్ట్ నమోదు





**కదిరి– సూర్య వాస్తవం:** తనకల్లు మండలం నందిగానిపల్లి చెందిన పసుపులేటి సాయికుమార్ పై పీడీ యాక్ట్ నమోదు చేసినట్లు కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి తెలిపారు శనివారం పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను డీఎస్పీ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నందిగానిపల్లికి చెందిన సాయికుమార్ పై ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలలో దాదాపు 40 కేసులు నమోదయాయని తెలిపారు ఇప్పటికే పలు కేసులలో నిందితుడిగా ఉన్న సాయికుమార్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించాలని పేర్కొన్నారు అయినా శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు అతనిపైన పీడీ యాక్ట్ నమోదు చేశామని వివరించారు. అదేవిధంగా ఇప్పటికే కొన్ని కేసులలో నిందితులుగా ఉన్న మరికొందరిలో మార్పు రాకపోవడంతో వారి పైన నిఘా ఉంచామని చెప్పారు అయితే కేసులు ఉన్న వ్యక్తులు తన జీవన వ్యవహార శైలిలో మార్పులు తెచ్చుకొని సత్ప్రవర్తనతో మసులుకోవలసిన అవసరం ఉందని సూచించారు. ప్రస్తుతం వేసవికాలం వచ్చిందని ప్రజలు ఎక్కడైనా తమ సొంత గ్రామాలకు వెళ్లేటప్పుడు పోలీసులకు సమాచారం ఇచ్చి వెళ్తే ఆ వీధుల్లో పోలీసు సిబ్బంది ద్వారా గస్తీని ఏర్పాటు చేయిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో పట్టణ సీఐ నారాయణరెడ్డి ఎస్సై బాబ్జాన్ పాల్గొన్నారు.